LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,295 | పేజీలు -12 | గురువారం - 19 - నవంబర్ - 2026 | వెల రూ.2/-



టాస్క్‌ఫోర్స్ సోదాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు.. డీజీపీ, హోంశాఖకు నోటీసులు

- టాస్క్‌ఫోర్స్ పోలీసుల సోదాల తీరుపై తెలంగాణ హైకోర్టులో విచారణ
- సాధారణ దుస్తుల్లో, ఎఫ్ఐఆర్ లేకుండా తనిఖీలు చేయడంపై పిటిషనర్ అభ్యంతరం
- బీఎన్ఎస్ఎస్ నిబంధనలను టాస్క్‌ఫోర్స్ ఉల్లంఘిస్తోందని న్యాయవాది వాదన

ఆటో డ్రైవర్లకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం



కోటి కుటుంబాలకు రూ. 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం

ప్రస్తుత ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు





★నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

★అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీకి ఆదేశం

★ప్రస్తుత లబ్ధిదారులకు నష్టం జరగకుండా చూడాలని స్పష్టత

★ తెలంగాణలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా'.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణను ముఖ్యమంత్రి గారు ప్రారంభించనున్న నేపథ్యంలో ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జూబ్లీహిల్స్ నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మిగతా 2 లో

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది

నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ జలాల వివాదంపై కవిత స్పందన



రేవంత్ రెడ్డి అనుమతితోనే ఈ పనులు జరుగుతున్నాయా అని నేరుగా ప్రశ్న

భారీ నిర్మాణ పనులపై ప్రభుత్వానికి కనీస నిఘా సమాచారం లేదా అని నిలదీత

హైదరాబాద్: నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని నిలదీశారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ మిగతా 2 లో

రాబోయే 23 స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిని ఆశీర్వదించండి: నాదెండ్ల

➤ స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్న మంత్రి నాదెండ్ల



➤ కూటమి పార్టీలతో జనసేన శ్రేణులు ఐక్యంగా పనిచేస్తున్నాయని వెల్లడి

ఇరు రాష్ట్రాల మధ్య భౌగోళిక, ఆర్థిక, సాంస్కృతిక అనుబంధాలు బలంగా ఉన్నాయి



జంట తుపాన్ల వేళ కర్ణాటక పెద్ద మనసు.. సీఎం డీకే శివకుమార్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు

- విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణలో అండగా నిలిచిన కర్ణాటక సిబ్బంది
- 68 బృందాలుగా 592 మంది ఏపీకి వచ్చి పనులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసిన 'అర్నల్', 'మురసు' జంట తుపాన్ల విధ్వంసం నుంచి కోలుకునే క్రమంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు సకాలంలో అండగా నిలిచిన కర్ణాటక ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు బుధవారం ఆయన అధికారిక లేఖ రాశారు. విపత్తు వేళ పొరుగు రాష్ట్రం మిగతా 2 లో

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్

- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ



హైదరాబాద్: తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు. మిగతా 2 లో

దూసుకొస్తున్న ఆక్వాన్ తుపాను.. ప్రజల ప్రాణాలే తొలి ప్రాధాన్యత అన్న అనిత

- శుక్రవారం మధ్యాహ్నం తీరం దాటనున్న అక్వాన్ తుఫాను
- అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన అనిత



2029 ఎన్నికల లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు ఉండాలి

ఈసారి కూడా అదే సమన్వయం ఉండాలి..

- 23 పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలపై చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- గ్రామస్థాయి నుంచి పూర్తి సమన్వయంతో పనిచేయాలని సూచన
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్ఘాటన

అమరావతి: రాష్ట్రంలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల మిగతా 2 లో

కశ్మీర్‌లో భద్రతా దళాల భారీ విజయం.. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లతీఫ్ భట్ హతం


- కుల్గాం ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా 'కేటగిరీ-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ హతం
- మసీదులో నక్కిన అతడు లొంగిపోవడానికి నిరాకరించి కాల్పులు జరపిన వైనం
- కశ్మీర్ లోయలో మిగిలిన ఏకైక స్థానిక ఉగ్రవాది లతీఫ్ భట్
- లష్కర్‌లో చేరిన సరిగ్గా ఏడాదికి లతీఫ్ అంతం
- సీఆర్‌పీఎఫ్ పోస్టుపై దాడి, పోలీస్ అధికారి, ఇద్దరు వలస కార్మికుల హత్యల్లో ఇతడికి ప్రమేయం

భయపెడుతున్న 'ఆక్వాన్ తుపాన్

ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్

- ప్రస్తుతం విశాఖకు 580 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- యాంటీ సైక్లోన్ సిస్టమ్స్ కారణంగా తుపాన్ గమనంలో మార్పులు
- గంటకు 7 కి.మీ వేగంతో పయనిస్తూ పూరీ-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరానికి చేరే కొద్దీ బలహీనపడినప్పటికీ కొనసాగుతున్న గాలులు ఉధృతి
- ఆక్వాన్ తుపానుపై వాతావరణ శాఖ హెచ్చరిక

అమరావతి: కోస్తాలోని ఏడు జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆక్వాన్ తుపాను' రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ఏడు జిల్లాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపనుందని అంచనా వేసింది.



కాకినాడ--యానాం, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గురు, శుక్ర వారాల్లో ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి కంచర్ల
www.localguidenews.com

సంపాదకీయం

ఇక ఓటర్ కార్డే ఆధారమా?!

తెల్ల రేషన్ కార్డుల ప్రాతిపదికన అరకొరగా ఇస్తూ వచ్చిన సంక్షేమ పథకాలు సైతం అనర్హులకు పోతున్నాయని పదిహేనేళ్ల క్రితంవరకూ పాలకులు అనుమానించేవారు. ఈ నేపథ్యంలోనే ఆధార్ రంగ ప్రవేశం చేసింది. ఇప్పుడు దానిపై కూడా శంకలు మొదలై నట్టున్నాయి. ఇకపై ఓటర్ గుర్తింపు కార్డున్నవారికే సంక్షేమ పథకాలివ్వాలని యోచిస్తున్నామంటూ కేంద్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ శుక్రవారం బాంబు పేల్చారు. దేశంలో నిరుడు నవంబర్ నుంచీ వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం (ఈసీ) ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరిట అమలుచేస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ ఎన్ని అవకతవకలతో నిండిపుంటున్నదో, దానివల్ల జనం ఎన్ని కడగండ్లు అనుభవిస్తున్నారో ఆయనకు తెలియదనుకోవాలా? ఇంతకూ ఆధార్ ఎందుకు పనికి రాదనుకుంటున్నారు? ఏ కేంద్రానికెళ్లినా అయిదు నిమిషాల్లో ఆధార్ సంపాదించ వచ్చన్నది కేంద్రమంత్రి వాదన. పరిస్థితి ఇలావుంటే దాన్ని సరిచేయాల్సింది ప్రభుత్వమే. అంతేతప్ప దాన్ని గుర్తించబోమనటం సరికాదు. ఏ కేంద్రానికెళ్లినా ఫలానా పత్రం ఉంటే తప్ప ఆధార్ ఇవ్వబోమని చెప్పడం నిత్యం అందరికీ కనబడుతూనే ఉంటుంది. ఇలా వాటి చుట్టూ పడిగాపులు పడుతున్నవారు సామాన్యులు. కానీ కొన్నేళ్లక్రితం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనడానికొచ్చిన 'పెద్ద మనుషులు' ఒక్కొక్కరిదగ్గరా వేర్వేరు పేర్లతో పలు ఆధార్ కార్డులుండటం తెలంగాణలో చానెళ్ల సాక్షిగా బయటికొచ్చింది. అడపాదడపా బంగ్లాదేశీయులో, మరొకరో ఆధార్ సంపాదిస్తున్న వైనాలూ బయటపడుతున్నాయి. నిజమే. ఈ నేరాన్ని నిరోధించటానికి బదులు మొత్తానికే ఆధార్ పక్కనబెట్టడం

సరైందేనా?

అసలు ఆధార్ కార్డుపై అయోమయం ఈనాటిది కాదు. మహారాష్ట్రలోని తెంబ్లీలో 2010లో ఆ పథకాన్ని స్వయంగా ప్రారంభించిన అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కే దానిపై మూడునాలుగేళ్లు గడిచాక కూడా స్పష్టత లేదు. సంక్షేమ పథకాలు అందాలన్నా, బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలన్నా... ఇతరేతర అంశాల్లో గుర్తింపు కావాల్సిన సంద ర్భాలొచ్చినా అది పనికొస్తుందని మొదట్లో చెప్పిన ఆయన... మరికొన్నాళ్లకు ఆ కార్డు తీసుకోవటం ఐచ్ఛికమేనని, ఉండితీరాలని ఎవరినీ పట్టుబట్టబోమని స్వరం మార్చారు. ఇన్నాళ్లు గడిచినా ఇంకా గందరగోళం ఆశ్చర్యకరం. ఆ సంగతలావుంచి ఓటర్ గుర్తింపు కార్డు మాత్రం 'సచ్ఛీలమైనద'ని ఎలా చెప్పగలుగుతారు? సర్ పూర్తయినచోట అర్హులైన లక్షలమంది తమ పేర్లు అన్యాయంగా తొలగించారని మొరబెట్టుకుంటున్నారు. బెంగాల్‌లో అయితే జనం ట్రిబ్యునళ్ల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారు. మరోపక్క ఒకే ఇంటి చిరునామాతో వందలాదిమంది ఓటర్లున్న ఉదంతాలూ, జంతు వుల పేరిట గుర్తింపు కార్డులు తయారైన ఉదంతాలూ పలుచోట్ల బయటపడ్డాయి. వాస్తవం ఇదికాగా ఓటర్ కార్డుకు కేంద్ర మంత్రి మరీ అంతగా భుజకీర్తులు తగిలించటం తొందరపాటు. అసలు పౌరసత్వాన్ని తేల్చటానికి ప్రత్యేక చట్టాలు, ప్రత్యేక వ్యవస్థలూ ఉండగా... ఈసీ గుర్తింపు కార్డు ఆధారంగా పౌరులో కాదో నిర్ధారించుకుని, ఆ ప్రాతిపదికనే సంక్షేమం ఇస్తామనటం ఎలా చూసినా సరికాదు. ఓటర్ల జాబితాల ఉద్దేశం ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రమే. ఒక ప్రయోజనం కోసం ఉద్దేశించినదాన్ని మరొకందుకు వినియోగించటం చట్టవిరుద్ధమని బెంగాల్ సర్కారు తీరుపై దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ఆర్నెల్ల క్రితం సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. అయినా ఈ విషయంలో ముందుకెళ్లాలనుకోవటం అన్యాయం. బయోమెట్రిక్‌ను సర్వరోగ నివారిణిగా చూడటమైనా సమస్యే. సీనియర్ సిటిజన్‌ల బయోమెట్రిక్ నిర్ధారణ ఎంత సమస్యాత్మకంగా ఉంటున్నదో ఎవరికీ తెలియనిది కాదు. అలాంటివారికి రేషన్ మొదలుకొని పెన్షన్లవరకూ ఏదీ దక్కనీయరాదని నిర్ణయించటంలోని హేతుబద్ధత ప్రశ్నార్థకం. సంక్షేమానికయ్యే నిధుల్ని కత్తిరించాలనుకుంటే వేరేసంగతి. ఇప్పటికే పదమూడున్నర కోట్లమందికి ఓటు పోయింది. సర్ ప్రక్రియ సాగు తున్న వేరేచోట్ల మరింతమంది వీరికి తోడవుతారు. ఇలాంటివారంతా అనివార్యంగా ఉద్యమ కారులవైపు చూస్తారు. నక్సలిజాన్ని అంతమొందించామంటున్న కేంద్రం అలాంటి మరో సమస్యకు బీజం పడే నిర్ణయం తీసుకోబోదని ఆశించాలి.

2029 ఎన్నికల లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు ఉండాలి

అమరావతి: రాష్ట్రంలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ముఖ్య నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సన్నద్ధత, క్షేత్రస్థాయి వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయిలో కూటమి పార్టీల మధ్య ఉన్న సఖ్యత, సమన్వయం క్షేత్రస్థాయిలోనూ కనిపించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలోనే బలమైన నాయకత్వం రూపుదిద్దుకోవాలని, స్థానిక సమస్యలకు అక్కడే పరిష్కారం లభించే వాతావరణం రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు మంచి, చెడులను బేరీజు వేసుకుని తీర్పు ఇచ్చారని గుర్తుచేసిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఈ పంచాయతీ ఎన్నికలను వేదికగా చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూ.. సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి ఇంటి అవసరాలను, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, భారీ పెట్టుబడుల ద్వారా పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ--ఉపాధి అవకాశాలు, రోడ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి వంటి అంశాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీ విధానాలపై సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. ప్రత్యర్థి పార్టీ అనుసరిస్తున్న రాజకీయ ఎత్తుగడలు, వివాదాస్పద వైఖరిని ప్రజలకు వివరించి అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో కీలకమని, కూటమి కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవాలని చెప్పారు. భవిష్యత్తులో రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

రాబోయే 23 స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ

కూటమిని ఆశీర్వదించండి: నాదెండ్ల

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీల అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించడం పట్ల రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హర్షం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే మరోసారి ప్రజలు కూటమి పక్షాన స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి సర్కారు పనిచేస్తోందని పునరుద్ఘాటించారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్ఫూర్తిని మున్ముందూ కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న 23 పట్టణ స్థానిక సంస్థలు, అలాగే పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే తరహాలో ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీలన్నీ పూర్తి ఐక్యతతో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన విధ్వంసం, అవినీతితో ప్రజలు విసిగిపోయారని, కూటమి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య వాతావరణం నెలకొందని తెలిపారు. గ్రామాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించే ప్రజలు ఈ స్థానిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు. కూటమి ఐక్యతను చాటేలా క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణులు అంకితభావంతో పనిచేస్తున్నాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎన్డీయే అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా, వారి గెలుపు కోసం జనసేన నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో కూటమి పార్టీలు ఉమ్మడిగా యువ నాయకత్వానికి పెద్దపీట వేశాయని, వినూత్న ఆలోచనలతో ప్రజాసేవలోకి వస్తున్న యువతకు విస్తృతంగా అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. ప్రజలు సైతం ఈ యువ నాయకత్వాన్ని ఆదరించడం శుభపరిణామమని అన్నారు.

టాస్క్‌ఫోర్స్ సోదాలపై తెలంగాణ హైకోర్టు

కీలక ఆదేశాలు.. డీజీపీ, హోంశాఖకు నోటీసులు



హైదరాబాద్: హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చట్టబద్ధమైన నిబంధనలు పాటించకుండా సోదాలు, తనిఖీలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు స్పందించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి... రాష్ట్ర హోంశాఖ, డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, టాస్క్‌ఫోర్స్ డీసీపీలకు నోటీసులు జారీ చేశారు. ఈ ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. బోరబండ ప్రాంతానికి చెందిన బి. బాలరాజ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పోలీసు యూనిఫాం ధరించకుండా, సాధారణ పౌర దుస్తుల్లో వచ్చి తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే సోదాలు చేయడం, వస్తువులను స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందే ఏకపక్షంగా దర్యాప్తు చేపట్టడం బీఎన్ఎస్ఎస్ 2023 నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. సంబంధిత వ్యక్తులకు తమ వాదన వినిపించే అవకాశం ఇవ్వకుండా, పారదర్శకత లేకుండా వ్యవహరిస్తున్నారని వాదించారు. అలాగే సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు మాత్రమే ఉంటుందని... ఏసీపీ స్థాయి అధికారులు సెర్చ్ వారెంట్లు జారీ చేయడం చట్టబద్ధం కాదని స్పష్టం చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను డిసెంబరు నెలకు వాయిదా వేశారు. టాస్క్‌ఫోర్స్ పనితీరుపై హైకోర్టు నోటీసులు జారీ చేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

భయపెడుతున్న 'ఆక్వాన్ తుపాన్

అమరావతి: కోస్తాలోని ఏడు జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆక్వాన్ తుపాను' రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ఏడు జిల్లాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపనుందని అంచనా వేసింది. కాకినాడ--యానాం, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ రెడ్ అలర్ట్ జారీ చేసింది. గురు, శుక్ర వారాల్లో ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ రెండురోజులు తీరంవెంట గంటకు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గరిష్టంగా 145 కిలోమీటర్ల వరకు పెనుగాలులు వీస్తాయని హెచ్చరించింది.

దిశ మార్చుకుని ప్రయాణం...

ఆక్వాన్ తుపాను దిశ మార్చుకున్నట్టు తెలుస్తోంది. ఫలితంగా శుక్రవారం నెల్లూరు--విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మొదట నెల్లూరు--తుని మధ్య తీరం దాటుతుందని అంచనా వేసినా, నెల్లూరు--విశాఖపట్నం మధ్యే తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

మంగళవారం రాత్రి సమయానికి ఆక్వాన్ తుపాను గంటకు మూడు కిలోమీటర్ల వేగంతో నెమ్మదిగా కదులుతోంది. మచిలీపట్నానికి, విశాఖపట్నానికి 650 కిలోమీటర్లు, చెన్నైకి 590 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత ఇది తీవ్ర తుపానుగా, గురువారం ఉదయానికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను ప్రభావంతో కోస్తాలోని ఏడు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసి రోడ్లు, లోతట్టు ప్రాంతాలు భారీగా జలమయమవుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

భారీ వర్షాలు కురిసే జిల్లాలివే ...

విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, గుంటూరు,ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో గురువారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, ఎన్టీఆర్, పల్నాడు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఎల్లో అలర్ట్ ఇచ్చింది. శుక్రవారం అల్లూరి, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాలను ఎల్లో నుంచి ఆరెంజ్ జాబితాలోకి చేర్చింది.

శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తిరుపతి జిల్లాలు మాత్రమే ఎల్లోలో ఉన్నాయి. శుక్రవారం ఉత్తరాంధ్ర నుంచి కృష్ణా జిల్లా వరకు దాదాపు అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. బుధవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి.

జంట తుపాన్ల వేళ కర్ణాటక పెద్ద మనసు..

సీఎం డీకే శివకుమార్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను అతలాకుతలం చేసిన 'అర్నబ్', 'మురసు' జంట తుపాన్ల విధ్వంసం నుంచి కోలుకునే క్రమంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు సకాలంలో అండగా నిలిచిన కర్ణాటక ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు బుధవారం ఆయన అధికారిక లేఖ రాశారు. విపత్తు వేళ పొరుగు రాష్ట్రం చూపిన చొరవ, తక్షణ స్పందనను ఆయన లేఖలో ప్రత్యేకంగా ప్రశంసించారు. జంట తుపాన్ల తీవ్రతకు ఏపీలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిని సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సంక్షోభ సమయంలో కర్ణాటక ప్రభుత్వం వెంటనే స్పందించి 68 బృందాలుగా 592 మంది విద్యుత్ సిబ్బందిని ఆంధ్రప్రదేశ్‌కు పంపించింది. స్థానిక సిబ్బందితో కలిసి ప్రతికూల పరిస్థితుల్లో పనిచేసిన కర్ణాటక బృందాలు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించాయని చంద్రబాబు కొనియాడారు. ఏపీ సీపీడీసీఎల్ పరిధిలోనే తుపాన్ల విధ్వంసం తీవ్రస్థాయిలో కనిపించింది. 'అర్నబ్' తుపాను కారణంగా 1,333 గ్రామాలు, 'మురసు' దాటికి 1,825 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే అర్నబ్ ప్రభావంతో 1,852 స్తంభాలు, మురసు ప్రభావంతో ఏకంగా 7,850 స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ వ్యవస్థకు పెను నష్టం వాటిల్లింది. ఏపీ సీపీడీసీఎల్ పరిధిలో అర్నబ్ తర్వాత 165 బృందాల్లో 1,580 మంది, మురసు తర్వాత 390 బృందాల్లో 3,292 మంది స్థానిక సిబ్బంది రంగంలోకి దిగగా, కర్ణాటక నుంచి వచ్చిన బృందాలు వారికి అదనపు బలాన్ని చేకూర్చాయని సీఎం వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అందించుకునే ఇలాంటి పరస్పర సహకారం ఇరు రాష్ట్రాల మైత్రిని మరింత పటిష్ఠం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కర్ణాటకకు ఎటువంటి విపత్తులు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా సిబ్బంది, యంత్ర పరికరాలు, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని లేఖలో హామీ ఇచ్చారు.

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోంది: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు. సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై

తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది?: కవిత

హైదరాబాద్: నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని నిలదీశారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా? అని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా? అంటూ మండిపడ్డారు.

కశ్మీర్‌లో భద్రతా దళాల భారీ విజయం..

మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ లతీఫ్ భట్ హతం

ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తొయిబా మోస్ట్ వాంటెడ్ 'కేటగిరీ-ఎ' ఉగ్రవాది లతీఫ్ భట్ (23) హతమయ్యాడు. స్థానిక మసీదులో నక్కి ఉన్న అతడిని ప్రాణాలతో పట్టుకునేందుకు వీడియో కాల్ ద్వారా లొంగిపోవాలని బలగాలు అవకాశం ఇచ్చినా నిరాకరించాడు. బలగాలపైకి కాల్పులు జరపడంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి అతడిని అక్కడికక్కడే మట్టుబెట్టారు. ఈ ఆపరేషన్‌లో మసీదుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా బలగాలు అత్యంత సంయమనం పాటించాయి. కశ్మీర్ లోయలో మిగిలి ఉన్న ఏకైక క్రియాశీల స్థానిక ఉగ్రవాది అతడేనని భద్రతా వర్గాలు తెలిపాయి. సరిగ్గా లష్కరే తొయిబాలో చేరిన ఏడాదికే లతీఫ్ భట్ అంతం కావడం గమనార్హం. 2025 నవంబర్ 18న ఉగ్రవాద బాట పట్టిన అతడు.. సరిగ్గా ఏడాది తర్వాత బలగాల చేతిలో హతమయ్యాడు. దక్షిణ కశ్మీర్‌లో లష్కర్ స్థానిక కమాండర్‌గా ఉంటూ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్), కశ్మీర్ రివల్యూషనరీ ఆర్మీ (కేఆర్ఏ) సంస్థలతో సంబంధాలు కొనసాగించాడు. ఉగ్రవాదంలోకి రాకముందు అతడు వడ్రంగిగా పనిచేశాడు. ఖాన్‌లో 8వ తరగతి, అమ్మజీలో 12వ తరగతి చదివి.. కుల్గాం ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో చేరి మధ్యలోనే మానేశాడు. దక్షిణ కశ్మీర్‌లో పలు దాడులకు ఇతడే ప్రధాన సూత్రధారి. జులై 22న అనంత్‌నాగ్‌లో ఓ పోలీస్ అధికారి హత్య, ఆగస్టు 1న కుల్గాంలో ఇద్దరు వలస కార్మికుల హత్యల్లో ఇతడి ప్రమేయం ఉంది. నవంబర్ 11న కుల్గాంలో సీఆర్‌పీఎఫ్ చెక్‌పోస్టుపై దాడి చేసి ముగ్గురు జవాన్లను గాయపరిచాడు. ఈ దాడికి ముందు రెక్కీ నిర్వహించిన దృశ్యాలు సీసీటీవీల్లో నమోదయ్యాయి. గత ఐదారు నెలలుగా ఇతడికి ఆశ్రయం, లాజిస్టిక్స్ సమకూర్చిన స్థానిక సహచరుడు ఉమర్ నిసార్ దార్‌ను నవంబర్ 16న జరిగిన ఎన్‌కౌంటర్‌లో సైన్యం హతమార్చింది. అప్పుడు లతీఫ్ తప్పించుకున్నాడు. చివరకు పక్కా సమాచారంతో చేపట్టిన ఆపరేషన్‌లో అతడిని భద్రతా దళాలు అంతమొందించాయి. పాకిస్తాన్‌లోని ఇతడి హ్యాండ్లర్లు, ఆయుధాలు సమకూర్చిన నెట్‌వర్క్‌పై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

దూసుకొస్తున్న ఆక్వాన్ తుపాను.. ప్రజల ప్రాణాలే తొలి ప్రాధాన్యత అన్న అనిత

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీవ్ర తుపానుగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుపాను ముప్పుపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో రాబోయే 48 గంటల పాటు రాష్ట్ర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ తుపాను గంటకు 3 కిలోమీటర్ల మందగమనంతో కదులుతూ మరింత బలపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు – విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని, కొన్ని సమయాల్లో గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం 13 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానిక అగ్నిమాపక సిబ్బందిని క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రజల భద

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

అభివృద్ధి దిశగా మరో ముందడుగు.. లాల్‌పహాడ్--

చౌదరిగూడెం మధ్య డబుల్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం!

రూ. 7.50 కోట్ల భారీ నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మండల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చే దిశగా అడుగులు..

ఎమ్మెల్యే కృషిపై కాంగ్రెస్ నాయకుల హర్షం



రంగారెడ్డి జిల్లా, జిల్లేడు చౌదరిగూడెం మండల అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న లాల్‌పహాడ్ నుంచి జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీకారం చుట్టారు. రూ.7 కోట్ల 50 లక్షల భారీ నిధులతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ప్రయాణ కష్టాలకు త్వరలో చెక్.. లాల్‌పహాడ్ నుంచి మండల కేంద్రానికి నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇరుకైన రహదారి కారణంగా వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డబుల్ రోడ్డు మంజూరుకు కృషి చేసి, నిధులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.ఈ రహదారి నిర్మాణం పూర్తయితే మండల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, ప్రమాదాల ముప్పు తగ్గే అవకాశం ఉంది. గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యాపార, వ్యవసాయ కార్యకలాపాలకు కూడా మరింత ఊతం లభించనుంది.మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కోట్లాది రూపాయల నిధులతో రహదారి నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎమ్మెల్యేకు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని, లాల్‌పహాడ్--చౌదరిగూడెం డబుల్ రోడ్డు నిర్మాణం మండల అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలవనుందని స్థానిక నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ మురళి

ఘనంగా సీల్‌వెల్ అధినేత బండారు సుబ్బారావు జన్మదిన వేడుకలు

ప్రముఖులు, రాజకీయ నాయకులు, కోలేటి దామోదర్ ,

బంధుమిత్రుల ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





కుత్బుల్లాపూర్ నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి) : సీల్‌వెల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చీఫ్ అడ్వైజర్ బండారు సుబ్బారావు 71వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై బండారు సుబ్బారావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ప్రముఖ నాయకులు కోలేటి దామోదర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వాసవి సంఘానికి చెందిన మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల రాకతో స్వగృహంలో పండుగ వాతావరణం నెలకొంది.సేవా కార్యక్రమాల్లో ముందుంటూ, వ్యాపార రంగంలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న బండారు సుబ్బారావు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.తన జన్మదిన వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బండారు సుబ్బారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

పోచంపల్లి గ్రామీణ టూరిజం పార్కును

సందర్శించిన సెయింట్ ఆంటోనీ పాఠశాల విద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి పోచంపల్లి నవంబర్ 18 (లోకల్ గైడ్) : హైదరాబాద్ ఓల్డ్ సిటీకి చెందిన సెయింట్ ఆంథోనీ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు భూదాన్ పోచంపల్లి టూరిజం పార్క్ ను సందర్శించారు. పోచంపల్లి ఇక్కత్ చేనేత, భూదాన్ ఉద్యమ చరిత్ర, చేనేత కార్మికుల జీవన విధానం గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. పార్కు లోని చేనేత మగ్గాలు, చరఖా, ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్శన విద్యార్థులకు ఎంతో విజ్ఞానదాయకంగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టూరిజం పోలీసులు:లి రాజశేఖర్, పాపయ్య, శశాంక్, లావణ్య, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

శంభీపూర్‌లో ఈ నెల 19న అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం

అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు.. భక్తులకు శంభీపూర్ రాజు ఆహ్వానం



కుత్బుల్లాపూర్ నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి) : అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్యాత్మిక సమాగమానికి శంభీపూర్ వేదిక కానుంది. ఈ నెల 19వ తేదీ గురువారం ఉదయం 9:30 గంటలకు శంభీపూర్‌లోని రాజు నివాసంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. శ్రీశ్రీశ్రీ మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి వారి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి.ఈ మహాపడి పూజ మహోత్సవానికి అయ్యప్ప స్వామి భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.ఈ సందర్భంగా శంభీపూర్ రాజు (కన్నె స్వామి), ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు మాట్లాడుతూ మహాపడి పూజ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని, భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు. వేదిక: శంభీపూర్ రాజు నివాసం, ఎగ్జిట్ 4ఏ, మల్లంపేట్.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

అధికారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశం

ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష

సమావేశానికి హాజరైన ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డిలి

సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్ 1916



ఇబ్రహీంపట్నం,నవంబర్ 18 (లోకల్ గైడ్) : రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం, నీటి ఎద్దడి దృష్ట్యా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), మిషన్ భగీరథ శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రాత్రి వరకు కొనసాగిన ఈ సమావేశానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డితో పాటు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు, మండలాలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత తాగునీటి సరఫరా పరిస్థితిని ఎమ్మెల్యే సమీక్షించారు. కొన్ని గ్రామాలకు సక్రమంగా నీరు అందకపోవడంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా దండుమైలారం, ఆరుట్ల తదితర ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీయగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు వివరించారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి సరఫరా పైపులైన్లలో ఎక్కడైనా లీకేజీలు ఉన్నా, నిర్వహణ లోపాలు ఉన్నా వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి సరిపడా తాగునీరు అందుబాటులో ఉండేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అవసరమైతే తాగునీటి సమస్యల పరిష్కారం కోసం సంబంధిత మంత్రితో మాట్లాడేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు రాకూడదని ఆదేశించారు. సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు: ఈఎన్‌సీ అనంతరం ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీం ఎపట్నం నియోజకవర్గవ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నీటి సరఫరాలో ఇబ్బందులు, నీటి ఎద్దడి లేదా సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ '1916' కు నేరుగా ఫోన్ చేసి వాయిస్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చని సూచించారు. సమస్య పరిష్కారమైందని ఫిర్యాదుదారులు తిరిగి ధ్రువీకరించే వరకు ఆ ఫిర్యాదు వ్యవస్థలో కొనసాగుతుందని వివరించారు..

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట...

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

విద్యార్థుల కోసం రూ. 2 లక్షలతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు

విద్య, క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత

కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ప్రారంభించిన మంత్రి





కల్లూరు, నవంబర్ - 18:: లోకల్ గైడ్ : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో రూ.2 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఇదే ట్రస్ట్ ద్వారా పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. విద్యతో పాటు క్రీడా రంగాల్లోనూ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, క్రీడలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి బంగారు పతకాలు సాధించేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు సైతం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తూ, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో రూ.25 కోట్ల వ్యయంతో టాటా సంస్థ భాగస్వామ్యంతో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల మెస్ చార్జీలను 40 శాతం, కాస్మాటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిధులతో ఆర్వో వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు చేసినందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇదే పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థుల కోసం ఎంపీ నిధులతో క్రీడా పరికరాలు, ఇతర సదుపాయాలు కల్పించినట్లు గుర్తు చేశారు.పాఠశాలల్లో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కల్లూరు పాఠశాల విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు ట్రస్టు సహకారాన్ని కూడా వినియోగించు కుంటున్నామని తెలిపారు.విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని, తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

యువతలోని ప్రతిభకు యువజన ఉత్సవాలు చక్కని వేదిక

రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి ఆదిలాబాద్‌కు గుర్తింపు తీసుకురావాలి

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 18 : ఆదిలాబాద్ యువతలో దాగి ఉన్న సృజనాత్మకత, కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఎంపీ గోడం నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. యువత పోటీతత్వాన్ని అలవర్చుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, నృత్యాలకు ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని, పురాతన దేవాలయాల్లోని శిల్పకళలలోనూ మన పూర్వీకుల కళా వైభవం, నృత్యరీతులు ప్రతిబింబిస్తాయని వివరించారు. గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.పోటీల్లో పాల్గొనేటప్పుడు అందుబాటులో ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని తమలోని ప్రతిభను సంపూర్ణంగా ప్రదర్శించాలని సూచించారు. 1998లో ఆదిలాబాద్‌లో జాతీయ స్థాయి యువజన ఉత్సవాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుత ఉత్సవాల్లో పాల్గొంటున్న యువతీయువకులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు విజేతలుగా నిలిచి అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. యువతలోని ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంతోపాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీధి నాటకాలు, జానపద గీతాలు, నృత్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, కవితా రచన తదితర విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తు ందని పేర్కొన్నారు. బాలికలు వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని, బాలురు సైతం అన్ని రంగాల్లో తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం తమ నైపుణ్యాలను మెరుంగుపరుచుకోవాలని అన్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి స్టెప్ ద్వారా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు.అనంతరం యువతీయువకులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సీఈఓ స్టెప్ సతీష్, పోటీల న్యాయ నిర్ణేతలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో కమిషనర్ క్షేత్ర పరిశీలన





మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి, నవంబరు 18: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఐఏఎస్ బుధవారం ఘట్‌కేసర్ సర్కిల్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి డ్రైనేజీ, పారిశుద్ధ్యం, రహదారి భద్రత, అభివృద్ధి పనులను పరిశీలించారు.లింగాలకుంటలో డ్రైనేజీ నీటి విడుదల సమస్యను పరిశీలించి.. పరిష్కార చర్యలకు సంబంధించిన దస్త్రాన్ని సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ ఆర్ఓబీకి సంబంధించిన టీడీఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సన్‌సైన్ పార్కులోని చెత్త పేరుకుపోయే ప్రాంతాన్ని పరిశీలించి.. నిత్యం చెత్త తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు.బొగారం, కరీమ్‌గూడ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన కమిషనర్.. వాటి పరిష్కారానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. రాంపల్లి చౌరస్తా, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో లేన్ మార్కింగ్, బెల్‌మౌత్ పనులను తనిఖీ చేశారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కేబుళ్ల తొలగింపునకు ఆదేశం

ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో వినియోగంలో లేని, పాడైపోయిన, అనవసరమైన ఓవర్‌హెడ్ కేబుళ్లను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. కేబుల్ ఆపరేటర్లతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారి భద్రతకు ఆటంకం కలగకుండా, పట్టణ పరిసరాలు చక్కగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సమస్యలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని, శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు.

ఉట్నూరు మండలంలో 1,087 మందికి నూతన పెన్షన్

మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 18 : ఉట్నూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు 1,087 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన వారికి పెన్షన్లు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రేపటి నుంచి ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భరోసా కల్పించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే గారు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

దుబ్బ తండా గ్రామపంచాయతీకి సంక్షేమ ఫలాలు..

సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ చొరవ!

చేయూత నూతన పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో అభివృద్ధికి ముందడుగు



కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా దుబ్బ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఆయన కృషితో గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్లు మంజూరు కావడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సెక్రటరీ, జీపీఓ ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్లు, ఉపాధి హామీ జాబ్ కార్డులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారం, నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత లభిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, ప్రజల నమ్మకం, ఆశీర్వాదాలే తమకు కొండంత బలమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దుబ్బ తండా గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, జీపీఓ, అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోలంపల్లి తండాలో పేదలకు ఉపాధి భరోసా!

అర్హులకు కొత్త జాబ్ కార్డుల పంపిణీ..

అందజేసిన పీఎస్ఆర్ మండల యూత్ ప్రెసిడెంట్ జర్పుల ధోని నాయక్



కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో భాగంగా సింగరేణి మండలం పోలంపల్లి తండాలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఎస్ఆర్ మండల యూత్ ప్రెసిడెంట్ జర్పుల ధోని నాయక్ లబ్ధిదారులకు స్వయంగా జాబ్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ధోని నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పేర్కొన్నారు. కొత్త జాబ్ కార్డులు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ జర్పుల ధోని నాయక్‌తో పాటు సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, తండా వాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ..

విద్యార్థులతో డీడీ ముఖాముఖి!

విద్యాబోధన, వసతులపై ఆరా.. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న డిప్యూటీ డైరెక్టర్



కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఏహెచ్ఎస్)ను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. ఫిరంగి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలకు చేరుకున్న ఆయన పాఠశాల నిర్వహణ, విద్యాబోధన, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. పాఠ్యాంశాలపై వారి అవగాహన, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులు, పాఠశాలలో అందుతున్న సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలిస్తూ బోధన తీరుపై ఆరా తీశారు. అనంతరం పాఠశాల పరిసరాలు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలు, ఇతర వసతులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మా, సీనియర్ ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ గోపి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

97 మంది లబ్ధిదారులకు

రూ.20.44 లక్షల సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి

-- గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్18 : ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని తన నివాసంలో బోత్ నియోజకవర్గానికి చెందిన 97 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల 44 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,బోత్ నియోజకవర్గ దీ=నా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళారుల దోపిడీపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు

ప్రభుత్వం పై నమ్మకం లేకే రైతులు ప్రిపైవేట్ కు

ధాన్యం అమ్మేసుకుంటున్నారు

గత యాసంగి బోనస్ జాడలేదు

70% సన్నధాన్యం ప్రైవేటుకు అమ్మారంటే

ఎమ్మెల్యేకు సిగ్గుపడాలి

సాగుకు నీళ్లు ఇవ్వరు, కరెంట్ ఇవ్వరు మీరు

గెలిచింది ఇందుకేనా

కేసులు రైతుల మీద కాదు..

మీ మీదే పెట్టాలి

విజయ రమణారావు పై

మండిపడ్డ బిజెపి నేత సురేష్ రెడ్డి



పెద్దపల్లి, నవంబర్,18:(లోకల్ గైడ్) : .. రైతులకు సాగునీరు,కరెంటు, సన్నధాన్యానికి బోనస్ చెల్లించనందుకు ప్రభుత్వం మీద పెద్దపల్లి ఎమ్మెల్యే మీదనే కేసులు పెట్టాలని బిజెపి నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ విప్ విజయ రమణారావు, మంత్రి శ్రీధర్ బాబు పై అయన మండిపడ్డారు. పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా రైతులు 70% సన్నధాన్యాన్ని మిల్లర్లకు దళారులకు అమ్మేసుకున్నారంటే ప్రభుత్వానికి సిగ్గుండాలని అన్నారు. ప్రభుత్వ మీద నమ్మకం లేకపోవడం వల్లే రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మేసుకున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పిందని, ఇప్పుడు ఆ హామీ కూడా మరిచిపోయిందని సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లాలో 200 రైస్ మిల్లులు ఉంటే ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు కేవలం 10 నుంచి 15 వరకు మాత్రమే అలాట్మెంట్ చేశారంటే జిల్లా మంత్రి,ఎమ్మెల్యేలు ఎంత నిద్రపోతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ధాన్యం కొనుగోలు నిత్యం ఉండేదే కదా.. కనీసం ఒక సమీక్ష కూడా నిర్వహించలేరా అంటూ ఆయన ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపడం లేదని, రైస్ మిల్లులను కేటాయించడం లేదని, అడ్డగోలుగా సంచికి రెండు మూడు కిలోల దోపిడీ చేస్తున్నారని సురేష్ రెడ్డి మండిపడ్డారు. 300 కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావిస్తే అందులో కేవలం 12 చోట్ల మాత్రమే కొనుగోలు ప్రారంభమవుతాయా అంటూ ఆయన అన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రైతుల ఓట్లతోనే గెలిచారు కదా అంటూ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధరతో పాటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న బోనస్సు కూడా సకాలంలో ఎందుకు చెల్లించటం లేదని ఎమ్మెల్యే విజయర మణారావును ప్రశ్నించారు. బోనస్ ను ఎందుకు పెండింగ్లో పెడుతున్నారని అన్నారు. వచ్చే వేసవి కాలానికి సాగునీరు ఇవ్వలేమని, కరెంటు ఇవ్వలేమని ఇప్పటికే చేతులెత్తేసారని, కనీసం ఈ పంట నైనా రైతులకు లాభం వచ్చేలా కొనుగోలు చేయాలని కోరారు. రైతుల బాగోగులు చూడాలని విజ్ఞప్తి చేశారు. మొన్నటి వరకు సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 3500 పైగా చెల్లించటానికి దళారులు, వ్యాపారులు ముందుకు వచ్చారని, తీరా కోతలు పెద్ద సంఖ్యలో పూర్తయ్యాక క్వింటాలు సన్నధాన్యాన్ని 2600కే పరిమితం చేస్తున్నారని రైతులను నిండా ముంచటమే ప్రభుత్వ లక్ష్యమా అంటూ ఆయన ప్రశ్నించారు. రైతులు దళారులకు 70% ధాన్యాన్ని అమ్ముకున్నారంటే ప్రభుత్వానికి కొనసాగే హక్కు కూడా లేదని అన్నారు. ప్రభుత్వానికి ధాన్యం అమ్మితే డబ్బులు వస్తాయో రావో అన్న అనుమానంతోనే 100 రూపాయలు తక్కువైనా దళారులకే రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే విజయ రమణారావు దళారులకు మిల్లర్లకు వత్తాసు పలకకుండా మౌనం వీడి రైతుల పక్షాన నిలబడాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, కొల్లూరి సంతోష్ కుమార్, రెండ్ల వేణు,బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

యువ నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్.



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్18 : ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలోని తన నివాసంలో బీజేపీ పార్టీకి చెందిన కొకస్ మన్నూర్ గ్రామ యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువ నాయకులు జాదవ్ సుధాకర్, కదం సంబాజీ, జాదవ్ నితిన్, మరోతి, మధుకర్, ప్రకాష్‌లకు గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో యువత పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషి, ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అవ్వకు ఆసరా.. బిడ్డకు భరోసా

-- పేదల సంక్షేమమే కేసీఆర్ పాలన లక్ష్యం..!!

పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే

-- గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ .!!



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్18 : ఈ రోజు సోనాల మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ఆసరా పెన్షన్ పత్రాలు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ పత్రాలు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలనే గొప్ప సంకల్పంతో ఆసరా పెన్షన్ పథకాన్ని అమలు చేసి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని కొనియాడారు. గతంలో అతి తక్కువగా ఉన్న పెన్షన్ మొత్తాన్ని రూ.2,000కు పెంచి వృద్ధులకు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు దివ్యాంగులకు రూ.3,016 పెన్షన్ అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు. ఒకవైపు అవ్వాతాతలకు ఆసరాగా నిలుస్తూ, మరోవైపు దివ్యాంగులకు ఆర్థిక చేయూత అందించడం కేసీఆర్ మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా పేదింటి ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే గొప్ప ఆలోచనతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కో ఆడబిడ్డ వివాహానికి రూ.1,00,116 ఆర్థిక సహాయం అందించిన ఘనత కూడా కేసీఆర్ గారిదేనని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచి, వారి తల్లిదండ్రుల కష్టాలను తగ్గించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కేవలం పథకాలుగా కాకుండా పేద ప్రజల జీవితాల్లో భరోసాగా నిలిచాయని, రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదల సంక్షేమం కోసం అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. అవ్వకు ఆసరా.. ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి. . పేద కుటుంబానికి ఆర్థిక భరోసా.. ఇదే కేసీఆర్ సంక్షేమ పాలనకు నిదర్శనం అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బంధం రేగడ్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ

భవనాన్ని ప్రారంభించిన గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ .!!

గ్రామాల అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు కేసీఆర్ -- గ్రామీణ ప్రగతికి బీఆర్ఎస్ పాలనలో పెద్దపీట ఈ రోజు నేరడిగొండ మండలంలోని బంధం రేగడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు.!!



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్18 : ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ భవనం అనేది కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, గ్రామ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా, ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువయ్యే కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించడం, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం, అంతర్గత రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశామని తెలిపారు. బంధం రేగడ్ గ్రామ ప్రజలకు నూతన గ్రామ పంచాయతీ భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమని, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.!!

సంక్షేమ పథకాల అమలులో మాదారం టాప్..

సర్పంచ్ ఉమా నరేష్ ప్రత్యేక చొరవ!

ఎంపీడీవో బానోత్ పద్మావతి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్లు, జాబ్ కార్డులు, రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ





కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండలంలోని మాదారం గ్రామపంచాయతీ సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలుస్తోంది. గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ప్రత్యేక చొరవతో అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. సింగరేణి మండల ఎంపీడీవో బానోత్ పద్మావతి, సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, నూతన పెన్షన్లు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బానోత్ పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పథకాల అమలులో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గ్రామ ప్రజలకు, లబ్ధిదారులకు పలు కీలక సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పావలా వడ్డీ రుణాలు వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందని గ్రామస్థులు పేర్కొన్నారు. మాదారం గ్రామంలో సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్‌ను లబ్ధిదారులు అభినందించారు. అలాగే ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాదారం గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ ఉమా నరేష్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్, ద్వాక్రా గ్రూపుల వీవోలు, అఖిలపక్ష పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ప్రజల కన్నీటి కష్టాల్లో మనీషా లక్ష్మి మదన్ లాల్..
కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ నాయకురాలు!

సింగరేణి మండలాల్లో విస్తృత పర్యటన.. దశదినకర్మకు హాజరు, బాధిత కుటుంబాలకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి



కారేపల్లి(సింగరేణి), నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మి మదన్ లాల్ కారేపల్లి, సింగరేణి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాదారం గ్రామంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై మృతులకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి వారి కష్టాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రజలతో మమేకమై వారి సుఖదుఃఖాల్లో పాలుపంచుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆమె ఈ పర్యటన ద్వారా చాటిచెప్పారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆమె వెంట పాల్గొని బాధిత కుటుంబాలకు తమ సానుభూతి తెలియజేశారు. ఈ పర్యటనలో మాజీ జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ ఎంపీటీసీ రవి, గ్రామ శాఖ నాయకుడు వెంకటేశ్వర్లు, సీనియర్ జిల్లా నాయకులు డొంకనే రవీందర్,ఉప సర్పంచ్ బానోత్ లాలు మంగ, ఉప సర్పంచ్ మునీందర్, వార్డు సభ్యులు జె. రవి, బి. కృష్ణ, భర్మవత్ వంశీ, బి. మల్లికార్జున్, పొడుగు హరీష్, పేర్ని వెంకటేశ్వర్లు, చింతల సంపత్, శివరాత్రి బాబు, వీరయ్య, సరికొండ వెంకన్న, వై. రత్నం తదితరులు పాల్గొన్నారు.

సిలకా గోరింక జానపద
పాట ప్రోమో ను విడుదల చేసిన ఎమ్మెల్యే: బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆలేరు నవంబర్ 18 (లోకల్ గైడ్) : ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా సిలకా గోరింక ఫోక్ సాంగ్ ప్రోమో ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ నిర్మాతగా, రామ్ పీకే రచయితగా, కళ్యాణ్ కీస్ సంగీత దర్శకుడుగా రూపుదిద్దుకున్న ఈ పాట ప్రేక్షకులను ఆకర్షించి ఘన విజయం సాధించాలని టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ లో విడుదలయ్యే ప్రతి పాట ఎమ్మెల్యే చేతుల మీదుగానే విడుదల కావడం మా అదృష్టంగా భావిస్తున్నట్టు సిలక గోరింక పాట టీం సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ సుదగాని మల్లేష్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వంగపల్లి చైర్మన్ నెమ్మని సుబ్రహ్మణ్యం, క్యాసగల్ల చందు, రంగు జాహింగీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు ప్రక్రియ పై నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ బహుమతులు సాధించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల విధానం, ఓటు హక్కు.ఓటు ప్రాముఖ్యత, తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) లో ఎన్నికల ప్రక్రియ పై అవగాహన నిమిత్తం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పోటీలలో భాగంగా మండల ,జిల్లా స్థాయిలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు మరింత ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో పాల్గొని అవార్డులు సాధించాలని చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారా పాలన కొనసాగుతుందని, ,ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు, నామినేషన్ల దాఖలు, ఎన్నికల ప్రచారం, పోలింగ్ వంటి వివిధ దశలు ఉంటాయని , బ్యాలెట్ పేపర్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) ద్వారా ఎన్నికలు నిర్వహించే విధానం, ఈవీఎంల పనితీరు, వాటి రూపకల్పన, భద్రతా విధానాలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ గురించి వివరించారు. బ్యాలెట్ పేపర్‌తో పోలిస్తే ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు వేగంగా పూర్తవుతుందని తెలిపారు. దేశ ఎన్నికల విధానాన్ని పరిశీలించేందుకు ఇటీవల 18 దేశాల ప్రతినిధులు వచ్చి ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యార్థులు చదువుతోపాటు, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం, ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కె. నరసింహ, తదితరులు ఉన్నారు.

గీతం సిబ్బందికి కృత్రిమ మేధస్సుపై శిక్షణ

మూడు రోజుల కార్యశాలలో రోజువారీ విధుల్లో ఏఐ వినియోగంపై ఆచరణాత్మక అవగాహన

పఠాన్ చేరు, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బందికి కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంపై నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల ప్రత్యేక కార్యశాలను నిర్వహించారు. గీతం విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో 'ఏఐ డీప్ డ్రైవ్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీఏఐఏ డైరెక్టర్ డాక్టర్ అనుపమ నిత్యానంద్ ప్రధాన శిక్షకురాలిగా వ్యవహరించారు. ఈ శిక్షణలో ఏఐ, జనరేటివ్ ఏఐ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎంలు), ప్రిడిక్టివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ వంటి అంశాలను వివరించారు. అలాగే నారో ఏఐ (ఏఎన్ఐ), ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ), ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్ (ఏఎస్ఐ) భావనలపై అవగాహన కల్పించారు. బాధ్యతాయుతంగా ఏఐని వినియోగిస్తూ కార్యాలయ ఉత్పాదకత, పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. చాట్ జీపీటీ, గూగుల్ ఏఐ, గూగుల్ ఫ్లో, కాన్వా వంటి సాధనాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు, ఆచరణాత్మక శిక్షణ ఇచ్చారు. చిత్రాలు, వీడియోల తయారీ, వాయిస్ ఆధారిత సూచనలు, ప్రాంప్ట్‌ల వినియోగం, టెంప్లేట్ల రూపకల్పన వంటి అంశాలను నేర్పించారు. సమర్థవంతమైన ఫలితాల కోసం పాత్ర, పని, సందర్భం, ఫార్మాట్ అనే ప్రాంప్టింగ్‌లోని నాలుగు ప్రధాన అంశాలను డాక్టర్ అనుపమ వివరించారు. సిబ్బందిలో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను రోజువారీ విధుల్లో సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేయడమే ఈ కార్యశాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమకు ఆచరణాత్మక పరిజ్ఞానం లభించిందని బోధనేతర సిబ్బంది గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ దీర్ఘకాలిక ఊపిరితిత్తుల అడ్డంకి వ్యాధి దినోత్సవం

మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజిన్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్18(లోకల్ గైడ్ న్యూస్) : ప్రపంచ దీర్ఘకాలిక ఊపిరితిత్తుల అడ్డంకి వ్యాధి దినోత్సవం సందర్భంగా వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్‌లో ఊపిరితిత్తుల వ్యాధి అయిన క్రానిక్ అబ్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఓపిడి) పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజన్ మాట్లాడుతూ,సి ఓ పి డి అనేది ఊపిరితిత్తుల్లో గాలి వెళ్లే మార్గాలు ఇరుకుగా మారడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే దీర్ఘకాలిక వ్యాధి అని తెలిపారు. దీర్ఘకాలిక దగ్గు, కఫం, నడిచేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం, శ్వాసలో గురగుర శబ్దం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.సిగరెట్లు, బీడీలు వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం, వంటచెరకు పొగ, బొగ్గు పొగ, వాయు కాలుష్యం, పరిశ్రమల్లోని దుమ్ము, రసాయనాలు సి ఓ పి డి కి ప్రధాన ప్రమాద కారకాలుగా పేర్కొన్నారు. పొగతాగే వారికే కాకుండా వంటపొగ, కాలుష్యానికి గురయ్యే వారికి కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని వివరించారు.సి ఓ పి డి ని ముందుగానే గుర్తించేందుకు స్పైరోమెట్రీ (పి ఎఫ్ టి) పరీక్ష ఎంతో ముఖ్యమని, లక్షణాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పొగాకు అలవాటును పూర్తిగా మానేయడం, కాలుష్యానికి దూరంగా ఉండటం, వైద్యుల సూచనల మేరకు ఇన్హేలర్లను సరైన పద్ధతిలో ఉపయోగించడం, తగిన వ్యాయామం, పల్మనరీ రిహాబిలిటేషన్ ద్వారా వ్యాధి లక్షణాలను నియంత్రించుకోవచ్చని వివరించారు.అలాగే, వైద్యుల సలహా మేరకు అవసరమైన టీకాలు తీసుకోవాలని సూచించారు. తీవ్రమైన ఆయాసం, మాట్లాడలేకపోవడం, పెదవులు నీలంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలని తెలిపారు.దగ్గును నిర్లక్ష్యం చేయకండి.. ఆయాసాన్ని వయస్సుతో ముడిపెట్టకండి. ముందస్తు నిర్ధారణ, సరైన చికిత్సతో సి ఓ పి డి ఉన్నవారు కూడా మెరుగైన జీవితం గడపవచ్చు అని డాక్టర్ అభిజన్ ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సిఓపిడి పై అవగాహన, ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

సింగరేణి సర్పంచ్ టోనీ ఆధ్వర్యంలో నూతన ఎస్సైకి ఘన సత్కారం!

ఎస్సై వి. రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ), మండల మైనారిటీ నాయకులు



కారేపల్లి (సింగరేణి), నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి. రమేష్‌ను సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ టోనీ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రజల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పోలీస్ శాఖకు ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్. మజీద్ పాషా (షేర్), షాదీఖానా కమిటీ చైర్మన్ ఎండి. యాకుబ్ అలీ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్.షఫీ, రేషన్ డీలర్ షేక్. అబద్దుల్ మతీన్,నాయకులు పెద్దమ్మ సత్యం స్వామి,షేక్. సద్దాం హుస్సేన్,షేక్. ఫిరోజ్ తదితరులు పాల్గొని నూతన ఎస్సై వి. రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చైర్మన్ ఎండి ఖాదర్ బాబా గారి ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా వ్యాస రచన పోటీలు - - 150 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం





ఖమ్మం: లోకల్ గైడ్ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఖమ్మంలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ రచనా ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా మాట్లాడుతూ, విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడం, భాషా పరిజ్ఞానాన్ని మరియు రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు పుస్తక పఠనానికి కూడా సమయం కేటాయించాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యాస రచన పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి చక్కని వేదికగా నిలుస్తాయని, చిన్న వయస్సు నుంచే చదవడం, రాయడం అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని చైర్మన్ పేర్కొన్నారు. విద్యార్థుల నుంచి లభించిన విశేష స్పందన పట్ల చైర్మన్ సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధితో పాటు విద్యార్థులు, యువతలో విజ్ఞానాభివృద్ధికి జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ, గ్రేడ్-×× గ్రంథపాలకులు సి. మాల్సూర్, గ్రేడ్-××× గ్రంథపాలకులు బాబు, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ పి. సంతోష్, ఇతర గ్రంథాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలకు రక్షణే లక్ష్యంగా హైటెన్షన్ వైర్ల షిఫ్టింగ్



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 18: మహబూబాబాద్ పట్టణ ప్రజల దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన 11 కేవీ, 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ వైర్ల షిఫ్టింగ్ పనులను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ 1వ వార్డు, 13వ వార్డులో పర్యటిస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి షిఫ్టింగ్ పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. పనులు జరిగే సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో హైటెన్షన్ వైర్ల షిఫ్టింగ్ కోసం రూ.6 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఆకుల లక్ష్మయ్య కాలనీలోని సమస్యలు, ఆనుకొని ఉన్న రాబర్ర చెరువును పరిశీలించి కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో హైటెన్షన్ వైర్ల కారణంగా ఎంతోమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు శాశ్వత వైకల్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ప్రజల ప్రాణాలకు పూర్తి భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఈ నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదు.. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించడం కూడా నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కాటా భాస్కర్, ధూపాటి స్పందన వినయ్, బొల్లు రాజు, గాడిపెల్లి నాగేశ్వరరావు, గాడిపెల్లి లావణ్య చరణ్ గౌడ్, నిమ్మల మాధవి శ్రీనివాస్, స్థానిక నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్జిని సన్మానించిన న్యాయవాద కుటుంబం




నారాయణపేట నవంబర్ 18: నారాయణపేట పట్ట ణానికి చెందిన సత్యనారా యణరెడ్డి ఇటీవల జడ్జిగా ఎంపికైన సందర్భంగా బుధ వారం నారాయణపేట లో సీనియర్ న్యాయవాద కుటుంబ సభ్యులు శాలు వాతోసన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ నారాయణరెడ్డిని అభినందిస్తూ పుట్టిన ఊరి కి తల్లి దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలనిసూచించారు.ఈకార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సి పాల్ విఠల్ రావు నామాజీ న్యాయవాదులు నందు నామాజీ,ప్రవీణ్ నామాజీ తదితరులు పాల్గొన్నారు.

140 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 18 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా బుధ వారం నాటికి 140 వరోజుల కు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ స్పాన్సర్ చేశారు .అన్నదాన కార్య క్రమం సత్యనారాయ ణ స్వామి చౌరస్తాలో నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టా డ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాటల పోటీలు



నారాయణపేట నవంబర్ 18 : గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా నారాయ ణపేటలో బుధవారం విద్యా ర్థులకు మీకు నచ్చిన స్వాతంత్ర సమరయోదుని గురించి చిత్రలేఖనం పోటీ లు నిర్వహించారు.ఈ పోటీ లో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ,లైబ్రేరియన్ లు శిల్ప, రామ్మోహన్, రఘుపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

మత ఘర్షణ కేసు కొట్టివేత



నారాయణపేట నవంబర్ 18: నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో 2015 లో వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన మత ఘర్షణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఈ సంఘటనలో అప్పటి గ్రామ సర్పంచ్ ఎం.భాస్కర్ మరో 24 మంది పై పోలీసులు కేసు నమోదు చేశారు.11 ఏళ్లపాటు నారాయణపేట సీనియర్ సివిల్ కోర్టు లో కేసు విచారణ సాగింది.పోలీసులు సరైన ఆధారాలు సాక్ష్యాలు ప్రవేశ పెట్టక పోవడంతో బుధవారం సీనియర్ సివిల్ జడ్జి కేసును కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు.ఈ కేసును సీనియర్ న్యాయవాదులు హిందువుల తరపున నాగు రావునామాజీ,న్యాయవాదులు నందు నామాజీ, ప్రవీణ్ నామాజీ,శ్రీకాంత్ కేసునువాదించారు.కేసును కొట్టి వేయించెల వాదించిన న్యాయవాదులకు కేసులో బయటపడిన నిందితులు కృత జ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ బంధానికి మానవీయ సాయం..
కుసుమ కుటుంబానికి అంగన్వాడీ భరోసా!

సూపర్‌వైజర్ దేవేంద్ర చొరవతో రూ.10 వేల ఆర్థిక చేయూత.. సర్పంచ్ వీసం మోతి వీరస్వామి చేతుల మీదుగా చెక్కు అందజేత



కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్): తోటి ఉద్యోగిని కుటుంబానికి అండగా నిలిచి అంగన్వాడీ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో మృతి చెందిన అంగన్వాడీ ఆయ ఈసం కుసుమ కుటుంబానికి ఆమె కార్యం నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ సహృదయతను చాటుకున్నారు. కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఆయగా విధులు నిర్వహిస్తున్న ఈసం కుసుమ (58) గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించి ఆదివారం మృతి చెందారు. ఆమె మృతితో అంగన్వాడీ సిబ్బందిలో విషాదం నెలకొంది. తమతో కలిసి పనిచేసిన సహచర ఉద్యోగిని కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకున్న అంగన్వాడీ ప్రాజెక్టు సూపర్‌వైజర్ దేవేంద్ర చొరవ తీసుకున్నారు. తన సిబ్బందితో కలిసి కుసుమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం అంగన్వాడీ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది తరఫున రూ.10,000 విలువైన చెక్కును రేగులగూడెం గ్రామ సర్పంచ్ వీసం మోతి వీరస్వామి చేతుల మీదుగా కుసుమ కుటుంబ సభ్యులకు అందజేశారు. విధి నిర్వహణకే పరిమితం కాకుండా తోటి ఉద్యోగిని కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి, ఆమె కార్యం నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం పలువురి ప్రశంసలు అందుకుంది. అంగన్వాడీ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది చూపిన మానవత్వం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఈశ్వరి, ఆశా వర్కర్ వై. రాధ తదితరులు పాల్గొన్నారు.

నూతన చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మిరియాల ప్రీతమ్

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

నూతన పెన్షన్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మియాపూర్ సర్కిల్‌లో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని, నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అర్హులైన పేదలు, వృద్ధులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సామాజిక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సామాజిక భద్రతలో భాగంగా అందించే చేయూత పెన్షన్లు అర్హులైన కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు. పెన్షన్ ద్వారా లబ్ధిదారులకు ప్రతినెలా ఆర్థిక సహాయం అందడం వల్ల వారి నిత్యావసర అవసరాలకు కొంత మేరకు తోడ్పాటు లభ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెంటెక్కి

100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలకు సీఎంసీ మార్గదర్శకాలు

మూడు పని దినాల ముందే సీబీసీబీ పోర్టల్‌లో సమాచారం ఇవ్వాలి

వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక ఆదేశాలు



సైబరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : వంద మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు, సమావేశాల నిర్వహణలో ఘన వ్యర్థాల నియంత్రణకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) మార్గదర్శకాలు జారీ చేసింది. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల రూల్ 5(1)(జె) ప్రకారం అన్ని డిప్యూటీ కమిషనర్లకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేని ప్రదేశాల్లో వంద మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులు కనీసం మూడు పని దినాల ముందుగానే సీబీసీబీ ఈవెంట్ ఇంటిమేషన్ పోర్టల్ ద్వారా స్థానిక సంస్థకు సమాచారం అందించాలి. కార్యక్రమ ప్రాంగణంలోనే వ్యర్థాలను నిర్దేశిత వర్గాలుగా వేరు చేయాలి. వాటిని అధీకృత వ్యర్థాల సేకరణదారులు లేదా ఏజెన్సీలకు అప్పగించాలి. వ్యర్థాల సేకరణ, రవాణా, శాస్త్రీయ పారవేతకు తగిన ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. ఈ నిబంధనలపై కార్యక్రమ నిర్వాహకులు, ఫంక్షన్ హాళ్ల యాజమాన్యాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు విస్తృత అవగాహన కల్పించాలని కమిషనర్ డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. సీబీసీబీ పోర్టల్ వినియోగం, ముందస్తు సమాచార నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, శానిటేషన్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో అమలును పర్యవేక్షించాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని అన్ని బహిరంగ కార్యక్రమాలు, సమావేశాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

నల్లగొండలో ఎన్ పి ఎల్ -7 క్రికెట్ టోర్నమెంట్ కి ఏర్పాట్లు

ఈనెల 28 నుంచి ప్రారంభం



మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎన్ పి ఎల్-7 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో మైదానంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి నిర్వహించనున్న నల్గొండ ప్రీమియర్ లీగ్ సీజన్-7 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ను బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తోపాటు నిర్వాహకులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించి. టోర్నమెంట్ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రికెటర్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు .నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగే క్రికెట్ టోర్నమెంట్లోప్రథమ బహుమతిని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోవిజేత జట్టుకు రూ.2,33,333 నగదు,రన్నరప్ జట్టుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1,22,222 నగదు బహుమతులు అందచేయడం జరుగుతుందని తెలిపారు.టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులకు నిర్వాహకుల సహకారంతో ప్రతిరోజు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి రోజున అందించడం జరుగుతుందన్నారు.క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్‌పీఎల్--7 క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆంగోతు ప్రదీప్ నాయక్, ముత్తినేని శ్యాంసుందర్, భువనగిరి ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, వంగూరి లక్ష్మయ్య, జూకూరి రమేష్,మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, అర్జున్ రెడ్డి, పాలకూరి శ్రీధర్ గౌడ్, సుదరగాని రమేష్, కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేద,

మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆపన్నహస్తం

32 నెలల్లో 6 లక్షల మందికి పైగా బాధితులకు రూ.2,750 కోట్ల ఆర్థిక సాయం..

ఎల్వోసీలకే రూ.914 కోట్లు



హైదరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపన్నహస్తం అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మిరియాల ప్రీతమ్ తెలిపారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజుల వ్యవధిలోనే ఆర్థిక సాయం మంజూరు చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 32 నెలల కాలంలోనే సుమారు 6 లక్షల మంది పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం గొప్ప విషయమని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సలు ఆలస్యం కాకుండా ఉండేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎల్వోసీల రూపంలోనే ప్రభుత్వం రూ.914 కోట్ల నిధులు ఖర్చు చేసిందని, మొత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించిన సహాయం విలువ రూ.2,750 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అందించిన సీఎం రిలీఫ్ ఫండ్ సాయం కేవలం రూ.3,192 కోట్లు మాత్రమేనని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వేగంగా ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. ఆపద సమయంలో అండగా నిలుస్తూ, పేద కుటుంబాలకు వైద్య భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు.

ఆత్మీయ ఆహ్వానం.. ఆప్యాయ పలకరింపు!

మల్లేపల్లి రాజన్ రెడ్డి వివాహానికి హాజరవుతానని హామీ ఇచ్చిన కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : నవంబర్ 29న జరగనున్న మల్లేపల్లి రాజన్ రెడ్డి, నిఖిత రెడ్డిల వివాహ వేడుకకు హాజరుకావాలని కోరుతూ తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ ఆత్మీయ భేటీ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేసి, వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మల్లేపల్లి కుటుంబ సభ్యులు అందించిన వివాహ ఆహ్వాన పత్రికను స్వీకరించిన ఆయన, వివాహ వేడుకకు హాజరయ్యే విషయంపై సానుకూలంగా స్పందించారు. నవంబర్ 29న జరిగే వివాహ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. కేసీఆర్ ఆప్యాయంగా స్పందించి వివాహానికి వస్తానని హామీ ఇవ్వడంతో మల్లేపల్లి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ, సామాజిక రంగాల్లో ప్రముఖులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, కుటుంబ శుభకార్యాలకు ఆహ్వానించడం ద్వారా ఆత్మీయతను చాటుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి లలిత సోమిరెడ్డితో పాటు మల్లేపల్లి రాహుల్ రెడ్డి, మహేశ్వరీ రెడ్డి, తదితర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన పేదల కల నెరవేర్చాం..
4.5 లక్షల నూతన చేయూత పెన్షన్లు మంజూరు చేశాం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1, 59, 60 డివిజన్లలో 193 మందికి నూతన చేయూత పెన్షన్లు మంజూరు

కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు

భూ రీ సర్వే అనంతరం మూడు డివిజన్లలో పేదలకు ఇంటి స్థలాల పట్టాలు

ఖమ్మం దానవాయిగూడెం కార్తికేయ ఫంక్షన్ హాల్‌లో నూతన పెన్షన్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నవంబర్ -18: లోకల్ గైడ్ : 12 ఏళ్లుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన పేదల కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని, రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల నూతన చేయూత పెన్షన్లు మంజూరు చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం దానవాయిగూడెం కార్తికేయ ఫంక్షన్ హాల్‌లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాలేరు నియోజకవర్గానికి చెందిన 1, 59, 60 డివిజన్లలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం ఎంతో మంది పేదలు ఎదురుచూస్తున్నారని, వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కులవృత్తుల వారికి 4.5 లక్షల నూతన చేయూత పెన్షన్లు మంజూరు చేశారని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాలేరు నియోజకవర్గానికి చెందిన ఈ మూడు డివిజన్లలో 193 మందికి నూతన పెన్షన్లు మంజూరు చేశామని, పాతవి, కొత్తవి కలిపి ప్రతి నెలా సుమారు రూ.42 లక్షల పెన్షన్ సొమ్ము



అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట:

పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయని పరిస్థితి ఉండగా, ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు 33 నెలల్లో రూ.73 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు:

పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, రెండవ విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాద్ ప్రాంతంలో మరో లక్ష ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పేదింటి మహిళలు సొంతంగా ఇళ్లు నిర్మించు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. కులం, మతం, రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, మూడవ, నాలుగవ విడతల్లోనూ ఇళ్లను అందిస్తామని స్పష్టం చేశారు. పింక్ కలర్ చొక్కా వేసుకున్న పేదలకు కూడా అర్హత ఉంటే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రతిపక్ష నాయకులు పేదల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని, వారి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గత ప్రభుత్వాలు కేవలం తమ పార్టీకి చెందిన వారికే సంక్షేమ పథకాలు అమలు చేశాయని, ప్రజా ప్రభుత్వం ఎలాంటి రాజకీయ వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు.

మూడు డివిజన్లలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత:

గతంలో ఈ మూడు డివిజన్లలో పర్యటించి నప్పుడు రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండేదని, రహదారులపై పెద్ద పెద్ద గుంతలు ఉండేవని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కృషితో అన్ని రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించామని తెలిపారు. రోడ్లపై నెయ్యి పోసి ఏరుకునే విధంగా నాణ్యమైన రహదారులను అభివృద్ధి చేశామని అన్నారు. గత పాలకులకు పేదల సంక్షేమం పట్ల సంకల్పం లేదని, ప్రజా ప్రభుత్వానికి పేదల అభివృద్ధి పట్ల దృఢ సంకల్పం ఉందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో భూముల రీ సర్వే ప్రక్రియ కొనసాగుతోందని, రీ సర్వే పూర్తయిన అనంతరం ఈ మూడు డివిజన్లలో నివసిస్తున్న పేదలకు ఇంటి స్థలాల పట్టాలు అందిస్తామని తెలిపారు. పేదలు తమ నివాసాల విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నూతనంగా చేయూత పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులందరికీ అభినందనలు తెలిపారు. చేయూత పెన్షన్ పేదలకు ఎంతో భరోసానిస్తుందని అన్నారు.ఈ మూడు డివిజన్ల పరిధిలో మొత్తం 223 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం 193 మందిని అర్హులుగా గుర్తించి నూతన పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. నూతనంగా పెన్షన్లు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృషితో తమకు నూతన పెన్షన్లు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికే తమకు ఎంతో మేలు చేసిందని తెలిపారు. ఇప్పుడు చాలా కాలంగా ఎదురుచూస్తున్న పెన్షన్లు కూడా మంజూరు కావడంతో తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ముఖ్యమంత్రి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానంలో కేసు అనుకూలంగా ముగించేందుకు లంచం డిమాండ్..
రూ.1.50 లక్షలతో ఏసీబీకి చిక్కిన పబ్లిక్ ప్రాసిక్యూటర్!

రూ.2 లక్షలు డిమాండ్ చేసి రూ.1.50 లక్షలకు ఒప్పందం -- మధ్యవర్తి ద్వారా లంచం స్వీకరణ

పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్, ప్రైవేట్ వ్యక్తి రెడ్డిరాజుల రాజయ్య అరెస్ట్

పెద్దపల్లి, నవంబర్ 18:(లోకల్ గైడ్) : పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయస్థానంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా (టెన్యూర్) విధులు నిర్వహిస్తున్న డొంకెన రవీందర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఆయనతో పాటు లంచం స్వీకరణలో మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేట్ వ్యక్తి రెడ్డిరాజుల రాజయ్యను కూడా ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ విడుదల చేసిన పత్రికా ప్రకటన వివరాల ప్రకారం, పెద్దపల్లి పట్టణంలోని డొంకెన రవీందర్ నివాసంలో నవంబర్ 18, 2026న ఈ ఘటన చోటుచేసుకుంది. ధర్మారం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 12/2023 కేసులో న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది. ఈ కేసులో నిందితులకు అనుకూలంగా సాక్షుల విచారణను సులభతరం చేయడంతో పాటు, కేసులో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యేలా కేసును ముగించేందుకు అధికారికంగా సహకరించాలనే ఉద్దేశంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వెల్లడించింది. మొదట రూ.2 లక్షలు లంచంగా డిమాండ్ చేసిన డొంకెన రవీందర్, ఫిర్యాదుదారుడి అభ్యర్థన మేరకు చివరకు రూ.1.50 లక్షలకు అంగీకరించినట్లు ఏసీబీ ప్రకటనలో పేర్కొంది. ఈ మొత్తాన్ని ప్రైవేట్



వ్యక్తి రెడ్డిరాజుల రాజయ్య ద్వారా స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.లంచంగా స్వీకరించిన రూ.1,50,000 నగదును రెడ్డిరాజుల రాజయ్య ధరించిన ప్యాంటు ఎడమ జేబులో నుంచి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, రసాయన పరీక్షలో రాజయ్య రెండు చేతుల వేళ్లు పాజిటివ్‌గా వచ్చినట్లు ఏసీబీ వెల్లడించింది. తన అధికారిక హోదాను దుర్వినియోగం చేసి అక్రమ ప్రయోజనం పొందేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రయత్నించినట్లు ఏసీబీ పేర్కొంది.ఈ కేసులో ప్రధాన నిందితుడు డొంకెన రవీందర్ (58), తండ్రి మల్లయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (టెన్యూర్), అలాగే మధ్యవర్తి రెడ్డిరాజుల రాజయ్య, తండ్రి రాజకొమురయ్యలను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి, కరీంనగర్‌లోని ఫ్రాజు ఉ ఫాజడీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుప రిచేందుకు తరలించారు.ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తులో ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు వెల్లడించారు.లంచం అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయండి:ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. తెలంగాణ ఏసీబీ వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల పేర్లు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

అందరికీ డప్పు కొట్టాం.. ఇకపై మన హక్కుల కోసం కొడదాం

అంబేద్కర్ జాతర సంఘం జిల్లా అధ్యక్షు లు మహేష్ పిలుపు.

ఘనంగా ఆది జాంబవ ఆవిర్భావ సభ

పేటలో డప్పుల మోత

నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 18 : ఆది జాంభ వ డప్పుల సంఘం ఆవిర్భా వ సభ సందర్భంగా నారాయణపేట పట్టణంలో డప్పు కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు యు. మహేష్ పేట రాంలీలా మైదానం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం సత్య నారాయణ చౌరస్తా వద్ద యూ. మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభలో డప్పుకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సభను ఉద్యేశించి ఆయన మాట్లాడుతూ డప్పు కళాకారులకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, బీమా పథకంతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు కల్పించాలని మీ అందరి సహకారం తో జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి దృష్టికి తీసు కువస్తామన్నారు. త్వర ల్లోనే డీసీసీ మాజీ అధ్య క్షులు కుంభం శివ కుమార్ రెడ్డి సహకారం తో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అసెంబ్లీ లో రాష్ట్రశ లో ఉన్న




డప్పులు కళాకారుల హక్కుల కోసం మాట్లాడే విధంగా కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యం గా ఉంటేనే మన హక్కుల ను సాధిం చుకోవచన్నారు. డప్పు కొట్టిన చేతులతో డాలర్లు సంపాదించే స్థాయి కి కళాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. పేట జిల్లా లో మొట్టమొదటి సారిగా 500మంది డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించడం సంతోషకరమ్మన్నారు.అన్ని శుభకార్యాలకు, వివిధ కార్యక్రమాలకు డప్పులు కొట్టిన మనం ఇకపై మన హక్కుల సాధన కోసం డప్పులు కొడదామని పిలుపునిచ్చారు.

ఆది జంభవ డప్పుల సంఘం జిల్లా కమిటీ..

ఆది జంభవ డప్పుల సంఘం జిల్లా కమిటీ అధ్య క్షులుగా కూన్సీ రాజు.ప్రధా న కార్యదర్శి తిమ్మయ్య తో పాటు మరి కొందరిని కమిటీ సభ్యులుగాఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఆవిర్భావ సభలో వార్డు కౌన్సిలర్ భరత్, వివిధ సంఘాల నాయకులు ఈశ్వరమ్మ, వడెప్ప, రమే ష్, చంటి శివ, నర్సింహా, కృష్ణయ్య, పాండు, డప్పు కళాకారులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల21న అంతర్జాతీయ మత్స్య కార్మిక దినోత్సవం

ఘనంగా నిర్వహిద్దాం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 18: అంతర్జాతీయ మత్స్య కార్మిక దినోత్సవాన్ని ఈ నెల 21న ఘనంగా నిర్వహిద్దామనినారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ కోరారు.బుధవారం ఆయన అధ్యక్షతన నారాయణపేట లో వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతు సంఘంలో సభ్యత్వం లేని వారు నమోదు చేసుకోవాలని సూచించారు.అందరూ సంఘటితంగా మత్స్య కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పెద్దలు సరాఫ్ నాగరాజ్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు, బి.వెంకటయ్య ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు,ఏ.రాము కౌన్సిల్ ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు,వకీల్ సంతోష్, కాకర్ల భీమయ్య, కొనంగేరి హన్మంతు,వకిల్ ప్రశాంత్ , గొవింద్ గేరి లక్ష్మి కాంత్, కార్తిక్, బసవపురం వెంకటేశ్, సంకలపురం మల్లేష్,కాశీష్ సంతోష్,మన్నె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రైతు వేదికలో 233 మందికి పింఛన్ల పంపిణీ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెండెక్ష

కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణంలో వార్డు, బూత్ కమిటీ లే కీలకం: కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

17వ వార్డు అధ్యక్షులుగా వీరమల్ల సత్తయ్య గౌడ్

18 వ వార్డు అధ్యక్షులుగా తడక అమర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 18 (లోకల్ గైడ్): చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కేంద్రంలోని 17వ, 18వ వార్డులలో నూతన వార్డు, బూత్ కమిటీల ను ఎన్నుకున్నారు. 17వ వార్డు అధ్యక్షులు గా వీరమల్ల సత్తయ్య గౌడ్, 18 వ వార్డు అధ్యక్షులుగా తడక అమర్ కు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి నూతన అధ్యక్షులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణంలో వార్డు, బూత్ కమిటీ లే కీలకమని అన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, డీసీసీ కార్యదర్శి అర్థం వెంకట్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పస్తం గంగరాములు, 18వ వార్డు ఇన్‌చార్జి గంగోతి అరుణ శంకర్ నాయక్ మాజీ కౌన్సిలర్ , కామిశెట్టి శైలజ, భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిటీ సభ్యులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, సామకూర యాదయ్య, సయ్యద్ నవాయుద్దీన్, మాదాని గోపాల్, ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర సాధన.. అభివృద్ధి

దీక్షా దివస్ ఉద్యమ స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి జిల్లా:నవంబర్, 18:(లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలో కీలక ఘట్టమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నవంబర్ 29 దీక్షా దివస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అనేక నిర్బంధాలు, అరెస్టులు ఎదుర్కొని కూడా వెనుకడుగు వేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపించారని గుర్తుచేశారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమం కీలక మలుపు తిరిగిందని, ఆయన పోరాట ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. దీక్షా దివస్ తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సాగునీరు, తాగునీరు, విద్యుత్, గురుకుల పాఠశాలలు, రైతుబంధు వంటి పథకాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా రైతుల సాగునీటి అవసరాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. కన్నెపల్లి వద్ద మోటార్లను వెంటనే ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ జడ్పీటీసీ గంట రాములు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృద్దులు, వికలాంగులు దివ్యాంగులకు సామాజీక భద్రతను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ వేసిందీ -ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.




రాజేంద్ర నగర్, నవంబర్ 18 (లోకల్ గైడ్): వృద్దులు, వికలాంగులు, దివ్యాంగులకు చేయూత నిచ్చేందుకు పెద్ద పీఠవేసిందని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్ర నగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటరియంలో శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, అర్హులైన నిరుపేద కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, సామాజిక భద్రత కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి సామాజిక పింఛన్లు అందుతాయన్నారు. అయితే అధికారులు దరఖాస్తు చేసుకొన్న ప్రతి లబ్ధిదారులను క్షుణ్ణంగా పరిశీలించి పింఛన్ అందేలా కృషి చేయాలని ఆదేశించారు. అర్హులు ఎవ్వరు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జీ హెచ్ ఎం సి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి , రాజేంద్ర నగర్ తహసీల్దార్ బి.రాములు, కాంగ్రెస్ పార్టీ మైలార్దేవ్ పల్లి అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, రాజేంద్ర నగర్ డివిజన్ అధ్యక్షులు పి. శ్రీధర్ రెడ్డి, నాయకులు సరికొండ వెంకటేష్, బొల్లా వెంకటేష్, జగదీష్, బస , శ్రీనివాస్, గట్టయ్య, లక్ష్మారెడ్డి, అనిల్, ఎల్లప్ప, ఉదయ్, పెంటి, సిద్ధం జగదీష్ శరణమ్మ, పుష్ప, మన్నెమ్మ, రాధారెడ్డి, శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి అండగా అంకూర్ ఆస్పత్రి చైర్మన్ సందీప్ రెడ్డి

బ్రెయిన్ డెడ్ అయిన 22 నెలల చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం

చికిత్స ఖర్చులతో పాటు అదనంగా రూ.10 లక్షలు అందజేత



శేరిలింగంపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పెళ్లయి 20 సంవత్సరాల తర్వాత పుట్టిన ఒక్కగానొక్క బిడ్డ బ్రెయిన్ డెడ్ కావడంతో తీవ్ర విషాదంలో మునిగిన రామకృష్ణ గౌడ్ కుటుంబానికి అంకూరా ఆస్పత్రి యాజమాన్యం మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. బిడ్డ పరిస్థితి, తల్లిదండ్రుల ఆవేదనను చూసి చలించిన ఆస్పత్రి చైర్మన్ సందీప్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ గౌడ్, అనిత దంపతులకు 20 ఏళ్ల నిరీక్షణ తర్వాత కుమారుడు జన్మించాడు. ఎన్నో మొక్కులు, ప్రార్థనలతో పుట్టిన బిడ్డను ఎంతో ప్రేమగా పెంచుకుంటున్నారు. 22 నెలల వయస్సున్న చిన్నారికి కడుపులో కురుపు సమస్య రావడంతో మూడు రోజుల క్రితం అంకూరా ఆస్పత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఆస్పత్రికి వచ్చిన సమయంలో బాబు చలాకీగా ఆడుకుంటున్నాడని, ఆపరేషన్ సమయంలో మత్తు ఇంజక్షన్ అధిక మోతాదు ఇవ్వడం వల్లనో, కురుపు చీము పట్టిందా ఏమో గానీ పరిస్థితి విషమించిందని తల్లిదండ్రులు ఆరోపించారు. ప్రస్తుతం బాబు బ్రెయిన్ డెడ్ అయి వెంటిలేటర్‌పై ఉన్న పరిస్థితి కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ విషాద పరిస్థితిని చూసి చలించిన అంకూరా ఆస్పత్రి చైర్మన్ సందీప్ రెడ్డి, తప్పు ఎవరిదైనా కావచ్చు, భగవంతుడి నిర్ణయంగా భావిస్తూ బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. ఇప్పటికే అయిన 4 లక్షలు చికిత్స ఖర్చులను భరించడంతో పాటు అదనంగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఒకే ఒక్క బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రుల బాధను చూడలేక మానవతా దృక్పథంతో సహాయం చేసిన అంకురా ఆసుపత్రి చైర్మన్ సందీప్ రెడ్డి నిర్ణయంపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరుకాపు వనసమారాధనను విజయవంతం చేసిన కుల బంధావులకు ధన్యవాదాలు



ఇందిరమ్మ బీమా... భరోసా కాగితాల్లోనా, జీవితాల్లోనా?

సంపాదకీయం । వనం రామకృష్ణ

ఒక పేద కుటుంబానికి ఇంటి పెద్ద కేవలం కుటుంబ సభ్యుడు కాదు... ఆ ఇంటి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. ఉదయం లేచి పనికి వెళ్లిన వ్యక్తి సాయంత్రం తిరిగి వస్తాడన్న నమ్మకంతోనే ఆ కుటుంబం రోజును ప్రారంభిస్తుంది. పిల్లల చదువు, ఇంటి అద్దె, మందుల ఖర్చు, అప్పుల చెల్లింపులు, నిత్యావసరాలు... అన్నింటి వెనుక ఆ వ్యక్తి సంపాదనే ఆధారం. అనుకోని ప్రమాదం, అనారోగ్యం లేదా మరేదైనా కారణంతో ఆ సంపాదించే వ్యక్తి కుటుంబానికి దూరమైతే ఆ ఇంట్లో విషాదం మాత్రమే మిగలదు. ఆ విషాదం వెంటనే ఆర్థిక సంక్షోభంగా మారుతుంది. రేపటి పూట ఎలా గడవాలి? పిల్లల చదువు ఎలా కొనసాగాలి? అప్పులు ఎలా తీర్చాలి? అనే ప్రశ్నలు ఆ కుటుంబాన్ని వెంటాడతాయి. ఇలాంటి అనిశ్చితి నుంచి పేద కుటుంబాలకు కొంతైనా రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 'ఇందిరమ్మ కుటుంబ బీమా' పథకం ఆహ్వానించదగినదే. అయితే పథకం గొప్పదనం ప్రకటనలో కాదు... ఆపదలో ఉన్న కుటుంబానికి సాయం ఎంత త్వరగా, ఎంత పారదర్శకంగా అందుతుందన్నదానిలో ఉంది.రాష్ట్రంలోని దాదాపు కోటి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా కల్పించాలన్న లక్ష్యం భారీది. ముఖ్యంగా బీమా ప్రీమియం భారాన్ని ప్రభుత్వమే భరించనుండటం పేదలకు ఊరటనిచ్చే నిర్ణయం. వివిధ శాఖలు, పథకాల పరిధిలో గతంలో అందుతున్న ప్రమాద బీమా ప్రయోజనాలను సమన్వయం చేసి ఒకే వ్యవస్థలోకి తీసుకురావాలన్న ఆలోచన కూడా ప్రయోజనకరమే. సంక్షేమం అంటే కేవలం నెలవారీ సాయం, ఉచిత పథకాలు, నగదు బదిలీలు మాత్రమే కాదని... ఒక కుటుంబం అకస్మాత్తుగా ఆదాయాన్ని కోల్పోయినప్పుడు దానికి ఆర్థిక అండగా నిలవడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని ఈ నిర్ణయం గుర్తుచేస్తోంది.అయితే ఇక్కడే అసలు సవాలు మొదలవుతుంది. బీమా ఎవరి పేరుమీద ఉంటుంది? సంపాదించే వ్యక్తిని ఎలా గుర్తిస్తారు? కుటుంబంలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది సంపాదిస్తుంటే ఎవరిని ఎంపిక చేసుకోవాలి? నామినీ వివరాలు ఎలా నమోదు చేయాలి? మరణం సంభవించినప్పుడు క్లెయిమ్ ఎక్కడ దాఖలు చేయాలి? ఎంతకాలంలో పరిహారం అందుతుంది? పత్రాల్లో లోపాలుంటే ఎవరు సరిచేస్తారు? క్లెయిమ్ తిరస్కరించబడితే బాధిత కుటుంబం ఎవరిని ఆశ్రయించాలి? ఇలాంటి ప్రశ్నలకు ముందుగానే స్పష్టమైన సమాధానాలు లేకపోతే కోట్ల కుటుంబాలను కవర్ చేసే పథకం కాగితాలపై ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, క్షేత్రస్థాయిలో ఇబ్బందులకు దారితీయవచ్చు.కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఒక్కరే ఉంటే అతడిని లేదా ఆమెను బీమా పరిధిలోకి తీసుకురావడం సులభం. పలువురు సంపాదనపరులు ఉన్న కుటుంబాల్లో ఒకరిని ఎంపిక చేసుకునే అవకాశం ఇవ్వడం కూడా సముచితమే. కానీ ఎంపిక ప్రక్రియలో అవగాహన అత్యంత కీలకం. గ్రామీణ, నిరుపేద కుటుంబాల్లో బీమా నిబంధనలు, నామినీ హక్కులు, క్లెయిమ్ ప్రక్రియ వంటి విషయాలపై పూర్తిస్థాయి అవగాహన ఉండకపోవచ్చు. ఒక అక్షరం తప్పుగా నమోదు కావడం, ఆధార్ లేదా కుటుంబ వివరాల్లో వ్యత్యాసం ఉండటం, నామినీ వివరాలు అసంపూర్తిగా ఉండటం... ఇవన్నీ భవిష్యత్తులో పరిహారం పొందడంలో అడ్డంకులుగా మారవచ్చు.అందుకే ప్రభుత్వం 'ముందు నమోదు... తర్వాత సమస్య వచ్చినప్పుడు చూద్దాం' అనే విధానంతో కాకుండా, మొదటి దశ నుంచే పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రతి కుటుంబానికి బీమా వివరాలు తెలియాలి. ఎవరు బీమా పరిధిలో ఉన్నారు? నామినీ ఎవరు? బీమా మొత్తం ఎంత? ఏ సందర్భాల్లో వర్తిస్తుంది? క్లెయిమ్ కోసం అవసరమైన పత్రాలేమిటి? అనే అంశాలతో సరళమైన సమాచార పత్రాన్ని అందించాలి. అది కేవలం అధికారిక భాషలో కాకుండా ప్రజలకు అర్థమయ్యే స్థానిక భాషలో ఉండాలి. గ్రామ సభలు, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, పంచాయతీలు, మున్సిపల్ వార్డులను అవగాహన కేంద్రాలుగా ఉపయోగించాలి.గత అనుభవాలు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. పథకం ప్రకటించడం సులభం. ప్రజలకు చేరవేయడం కష్టం. మరింత కష్టం... అర్హులైన చివరి వ్యక్తికి ప్రయోజనం అందించడం. ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు పెట్టి నెలల తరబడి సమాధానం కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటే పథకం ఉద్దేశమే దెబ్బతింటుంది. ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో బాధితులు పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తే అది సామాజిక భద్రత కాదు. బాధిత కుటుంబం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లడం కంటే, ప్రభుత్వ వ్యవస్థే బాధిత కుటుంబం వద్దకు వెళ్లేలా ఉండాలి.మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ గుర్తింపు, బ్యాంకు ఖాతా వంటి అంశాలను శాఖల మధ్య సమన్వయం చేసి వీలైనంతవరకు ప్రభుత్వం స్వయంగా ధ్రువీకరించాలి. పౌరుడి దగ్గర ఇప్పటికే ఉన్న సమాచారాన్ని మళ్లీ మళ్లీ అడగకూడదు. ఒకసారి నమోదు చేసిన వివరాలను వివిధ ప్రభుత్వ విభాగాలు సమర్థంగా ఉపయోగించుకునేలా వ్యవస్థను రూపొందించాలి. సాంకేతికతను ఉపయోగించడం అంటే కేవలం ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేయడం కాదు. సాంకేతిక పరిజ్ఞానం తెలియని పేదవాడికీ అది ఉపయోగపడేలా చేయడమే అసలు డిజిటలైజేషన్.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం, డిజిటల్ పరిజ్ఞానం, పత్రాల లభ్యత వంటి సమస్యలు ఉంటాయి. అందుకే పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలి. దరఖాస్తు స్వీకరణ నుంచి క్లెయిమ్ పరిష్కారం వరకు ప్రతి దశకు బాధ్యత వహించే అధికారిని నిర్ణయించాలి. క్లెయిమ్ దాఖలైన వెంటనే దానికి ప్రత్యేక సంఖ్య ఇవ్వాలి. ఆ సంఖ్య ఆధారంగా బాధిత కుటుంబం తన దరఖాస్తు ఏ దశలో ఉందో తెలుసుకునే సౌకర్యం ఉండాలి. ఆలస్యం అయితే కారణం తెలియాలి. తిరస్కరిస్తే కారణం లిఖితపూర్వకంగా ఇవ్వాలి. తప్పును సరిచేసుకునే అవకాశం ఉండాలి.ఇక్కడ మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టడం అత్యవసరం. పేద కుటుంబానికి బీమా సొమ్ము రావాలంటే ఎవరికైనా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి వస్తే, పథకం లక్ష్యం నీరుగారుతుంది. అందుకే 'క్లెయిమ్ కోసం ఎవరికీ డబ్బు ఇవ్వవద్దు' అనే స్పష్టమైన అవగాహన కల్పించాలి. అక్రమ వసూళ్లపై ఫిర్యాదు చేయడానికి టోల్‌ఫ్రీ నంబర్, ఆన్‌లైన్ వ్యవస్థ, జిల్లా స్థాయి నోడల్ అధికారి వంటి మార్గాలు ఉండాలి. ఫిర్యాదు చేసిన వ్యక్తిపై ప్రతీకార చర్యలు లేకుండా రక్షణ కల్పించాలి.మరో కీలకమైన అంశం ప్రభుత్వ ఆర్థిక బాధ్యత. కోటి కుటుంబాలకు బీమా అంటే ప్రభుత్వంపై నిరంతర ఆర్థిక బాధ్యత. పథకం ప్రారంభించడం ఒక ఎత్తయితే, ప్రతి ఏడాది అవసరమైన ప్రీమియం నిధులను సమయానికి కేటాయించడం మరో ఎత్తు. బడ్జెట్‌లో తగిన కేటాయింపులు లేకపోతే, బీమా సంస్థకు చెల్లింపుల్లో జాప్యం జరిగితే లేదా పరిపాలనా ప్రక్రియల్లో లోపాలు ఉంటే చివరకు నష్టపోయేది పేద కుటుంబమే. అందువల్ల పథకానికి దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక అవసరం. ప్రభుత్వం మారినా, విధాన ప్రాధాన్యతలు మారినా ఈ సామాజిక భద్రతా వ్యవస్థ నిరంతరంగా కొనసాగాలి.అదే సమయంలో పథకం అమలుపై సామాజిక ఆడిట్ తప్పనిసరి చేయాలి. ఎంతమంది కుటుంబాలు నమోదయ్యాయి ఎంతమంది సంపాదించే వ్యక్తులు బీమా పరిధిలోకి వచ్చారు? ఎన్ని క్లెయిమ్‌లు వచ్చాయి? ఎన్ని పరిహారాలు చెల్లించబడ్డాయి ఎన్ని తిరస్కరించబడ్డాయి? తిరస్కరణకు ప్రధాన కారణాలేమిటి? సగటున ఎంత సమయంలో పరిహారం అందింది అనే గణాంకాలను ప్రజల ముందుంచాలి. ఈ వివరాలు ప్రభుత్వానికి విమర్శలు తెచ్చిపెట్టవచ్చేమోనన్న భయంతో దాచకూడదు. పారదర్శకతే పథకంపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుంది.అయితే రూ.5 లక్షల పరిహారం అందించడమే కుటుంబ భద్రతకు పరిపూర్ణ పరిష్కారం కాదు. కుటుంబ పెద్దను కోల్పోయిన తర్వాత ఆ మొత్తం తక్షణ అవసరాలను తీర్చవచ్చు. కానీ దీర్ఘకాలికంగా కుటుంబం తిరిగి నిలబడేందుకు మరిన్ని చర్యలు అవసరం. పిల్లల చదువు ఆగిపోకుండా విద్యా సహాయం, కుటుంబంలోని మహిళలకు ఉపాధి లేదా స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ఇతర సామాజిక భద్రతా పథకాల అనుసంధానం వంటి చర్యలు చేపట్టాలి. బీమా పరిహారం ఒక కుటుంబాన్ని అప్పటి సంక్షోభం నుంచి బయటపడేయడమే కాకుండా, తిరిగి ఆ కుటుంబం పేదరికంలోకి జారిపోకుండా కాపాడాలి.ఇందిరమ్మ కుటుంబ బీమా నిజంగా సమర్థవంతమైన పథకంగా నిలవాలంటే మరో విషయం కూడా గుర్తుంచుకోవాలి. పేదరికం ఒకే కారణంతో ఏర్పడదు. ఆదాయ భద్రత లేకపోవడం, ఆరోగ్య ఖర్చులు, ఉపాధి అస్థిరత, విద్యా భారాలు, అప్పులు... ఇవన్నీ పరస్పరం ముడిపడి ఉంటాయి. ఒక కుటుంబ పెద్ద మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా ఈ సమస్యలన్నింటినీ ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి బీమాను విస్తృత సామాజిక భద్రతా వ్యవస్థలో ఒక భాగంగా చూడాలి. అప్పుడే దీని ప్రయోజనం మరింత పెరుగుతుంది.ప్రభుత్వం సంకల్పం మంచిదే. పేద కుటుంబాలకు జీవితంలో ఒక అనుకోని దెబ్బ తగిలినప్పుడు కనీస ఆర్థిక భరోసా ఉండాలి. ఆ భరోసా కోసం ప్రభుత్వమే ప్రీమియం భరించడం అభినందనీయం. కానీ సంక్షేమ పథకాలకు అసలు విలువ వాటి ప్రకటనలతో రాదు. లబ్ధిదారుడి గడప వద్ద వాటి ఫలితం కనిపించినప్పుడే వస్తుంది.ఒక కుటుంబం తమ ఇంటి పెద్దను కోల్పోయినప్పుడు ప్రభుత్వ కార్యాలయాల గడపలు తొక్కాల్సిన అవసరం లేకుండా, వ్యవస్థే ఆ కుటుంబం తలుపు తట్టాలి. పత్రాల కోసం తిరగకుండా, క్లెయిమ్ కోసం మధ్యవర్తిని ఆశ్రయించకుండా, పరిహారం కోసం నెలల తరబడి ఎదురుచూడకుండా... నిర్ణీత కాలంలో ఆర్థిక సాయం ఖాతాలో జమ కావాలి. అదే నిజమైన భరోసా.కోటి కుటుంబాలకు బీమా కల్పించామని చెప్పడం ఒక లక్ష్యం. కోటి కుటుంబాల్లో ఒక్కో కుటుంబానికి ఆపద సమయంలో బీమా సొమ్ము సకాలంలో అందేలా చేయడం అసలు విజయం. కాగితంపై ఉన్న భరోసా కంటే కష్టకాలంలో అందే చేయూతే గొప్పది. పేదవాడి కన్నీటికి ప్రభుత్వం లెక్క చెబుతుందా? లేక నిబంధనల వెనుక దాక్కుంటుందా? అన్నది ఈ పథకం అమలుతో తేలాలి.పథకం పరిధి ఎంత విస్తృతమైనదైనా, దాని విశ్వసనీయత ఒక్కో కుటుంబం అనుభవంతోనే నిర్ణయించబడుతుంది. అందుకే ప్రభుత్వం ప్రకటనతో ఆగకుండా, అమలుకు కఠినమైన గడువులు, పారదర్శకమైన వ్యవస్థ, బాధ్యతాయుతమైన యంత్రాంగం, సమర్థవంతమైన ఫిర్యాదు పరిష్కార విధానాన్ని ఏర్పాటు చేయాలి. అభద్రతలో ఉన్న కుటుంబానికి భరోసా ఇస్తామని చెప్పడం కాదు... ఆ భరోసాను ఆపదలో ఉన్న వేళ చేతికి అందించడమే ప్రభుత్వానికి అసలు పరీక్ష. అప్పుడే 'ఇందిరమ్మ కుటుంబ బీమా' ఒక పథకంగా కాకుండా పేద కుటుంబాల జీవితాల్లో నిజమైన భద్రతా కవచంగా నిలుస్తుంది.

వనం రామకృష్ణ,

మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

13 ఏళ్లుగా పనిచేస్తున్న మహిళను విధుల నుంచి తొలగించడంపై నిరసన.. న్యాయం చేయాలని పాఠశాల ఎదుట బాధితురాలి ఆందోళన



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 18:(లోకల్ గైడ్) : పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ యూపీఎస్ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న రేగుంట్ల వనితను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధుల నుంచి తొలగించారని బాధితురాలు ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు వనిత మాట్లాడుతూ.. గత 13 ఏళ్లుగా పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపారు. అంగవైకల్యంతో బాధపడుతున్న కుమారుడిని చూసుకుంటూ, ఈ ఉద్యోగం ద్వారా వచ్చే ఆదాయంపైనే కుటుంబ జీవనం ఆధారపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఒక్కసారిగా విధుల నుంచి తొలగించడంతో తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని కన్నీటిపర్యంతమయ్యారు. తన పరిస్థితిని అధికారులు మానవతా దృక్పథంతో పరిశీలించి, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను వేడుకున్నారు. 13 ఏళ్లుగా సేవలందించిన తనకు న్యాయం చేయాలని వనిత చేసిన విజ్ఞప్తిపై విద్యాశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికంగా కోరుతున్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట..

ఇందిరమ్మ రాజ్యంలో పేదరికమే ప్రత్యేక కాలమానం..

కొండుర్గ్ లో చేయూత పింఛన్ దారులకు ధ్రువ పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



లోకల్ గైడ్ న్యూస్ 18 కొండుర్గ్ : బుధవారం స్థానిక కొండుర్గ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన చేయూత పింఛన్ ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమంలోఒంటరి ,మహిళలకు,వితంతువులకు, వికలాంగులకు,వివిధ రకాల దీర్ఘకాలిక రోగులకు,చేయూత పింఛన్ అర్హత ధ్రువ పత్రాలను నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, అందజేశారు,, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 510 మంది పింఛలకు దరఖాస్తు చేసుకోగా 497,నూతన పించన్లు మంజూరి అయ్యాయని రాష్ట్ర ముక్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,,పేదల,సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తూ,అర్హులకు సంక్షేమ పథకాలను వారి గడపకు నేరుగా చేరవేస్తున ఏకైక నాయకులు రేవంత్రెడ్డి మాత్రమే నేడు ఆయన గరీబ్ హటావో నినాదాన్ని ,ఒక ఉద్యమంలా చేపట్టి గ్రామ గ్రామాన ప్రభుత్వ అధికారుల స్థానిక.నాయకుల సామర్థ్యంలో పేద రిఖం నిర్మూలము ప్రత్యేక కృషిచేస్తున్నారు,గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డ్ ,చేయూత పింఛన్లను అధిక మొత్తంలో అందిస్తున్న ఘనుడు ఏకైక మహా ప్రజాదరణ కలిగిన నేత రేవంత్రెడ్డి ,ఇంకా గ్రామాలలో అర్హత ఉంది చేయూత పింఛన్లు రాణి వారు మళ్ళీ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని,ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్ల

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

భూంపల్లి- లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపాలి కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి కి భూంపల్లి గ్రామస్తులు వినతి పత్రం



లోకల్ గైడ్ (18నవంబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లో లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సు ఆపే విధంగా చొరవ చూపుతానని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి హామీ ఇచ్చారు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి- లింగంపల్లి స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపాలని కోరుతూ భూంపల్లి గ్రామ పాలకవర్గం. గ్రామ ప్రజలు ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తికి వినతిపత్రం అందజేశారు. లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ముఖ్యంగా ఉన్న భూంపల్లి లింగంపల్లి జనగాం కరట్లపల్లి తిమ్మజివాడి తుక్కుజివాడి గ్రామాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు పడుతున్నారని భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ తెలిపారు ప్రయాణికులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లింగంపల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి ను కోరారు పల్లె వెలుగు బస్సులు కూడా కామారెడ్డి నుండి బాన్సువాడకు – బాన్సువాడ నుండి కామారెడ్డి కి వెళ్లే ఆర్టీసీ బస్సులు కూడా స్టేజీల వద్ద ఆపడం లేదని గత రెండు వారాలుగా కామారెడ్డి ఆర్టీసీ డిఎం దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా పల్లె వెలుగు బస్సులు మరియు ఎక్స్ ప్రెస్ బస్సులను లింగంపల్లి స్టేజి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు కోరారు కామారెడ్డి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ మూర్తి సానుకూలంగా స్పందించి పల్లె వెలుగు బస్సు ఎక్స్ ప్రెస్ బస్సు లింగంపల్లి స్టేజి వద్ద ఆపే విధంగా చొరవ చూపుతానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

పీపడిపై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం .. డా శ్రీకాంత్ రాజు



ఖమ్మం, నవంబర్,18; లోకల్ గైడ్ బ్యూరో : డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్ ఎండోవాస్కులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా ఎస్ శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ ఉన్న వారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు తరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మేనేజర్లు శ్రీకాంత్ ఉ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 18 : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ ప్రజల ఆకాంక్షలు ముందుకు తీసుకు పోతున్నామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత,ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తు ప్రజల కలలు నెరవేరుస్తామని అన్నారు.రానున్న రోజుల్లో అందరికీ సంక్షేమ పథకాలనుఅందిస్తామన్నారు.మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలోని భవాని మాత ఆలయం దగ్గర దామరగిద్ద మండలానికి చెందిన చేయూత పెన్షన్లసి ఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అలాగేనారాయణపేట మండల కేంద్రంలోని అభినందన్ గార్డెన్స్ లో నారాయణపేట మండలా నికి చెందిన లబ్ధిదారులకు, అనంతరం నారాయణపేట పట్టణ కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో నారాయణపేట మున్సిపాలిటీకి చెందిన చేయూత పెన్షన్లసి ఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మండల అధ్య క్షులు, పట్టణ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కౌన్సిలర్స్,పి ఎ సి ఎస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ హెచ్చరిక.. యువతను విస్మరిస్తే దేశ భవిష్యత్తుకు ముప్పు!

నిరుద్యోగం, ప్రైవేటీకరణపై పోరుకు పిలుపు.. ఇల్లందు మండల నూతన కమిటీ ఎన్నిక



కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్): దేశ రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోకాళ్ల రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం మాణిక్యారం అమరుడు కామ్రేడ్ ముడిగా రవి నగర్‌లో వాంకుడోతు మోతిలాల్ అధ్యక్షతన జరిగిన పీవైఎల్ ఇల్లందు మండల మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అప్పగించడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని, ఉపాధి కోసం విదేశాలకు వలసలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి సామాజిక మార్పు కోసం చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పీవైఎల్ ఇల్లందు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఇర్ప విజయ్ (మర్రిగూడెం), కార్యదర్శిగా జరప్ప రమేష్ (పోలారం) ఎన్నికయ్యారు. 13 మందితో మండల కమిటీని ఏర్పాటు చేయగా, జిల్లా కార్యదర్శి పర్సిక రవి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు, న్యూడెమోక్రసీ నాయకులు యాదలపల్లి సత్యం, పొడుగు నరసింహారావు, మోకాళ్ల కృష్ణ, బానోత్ సంతు, మర్రిగూడెం సర్పంచ్ ముక్తి రమేష్, పీవైఎల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళారుల దోపిడీపై ఎమ్మెల్యే మౌనం ఎందుకు?

రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలం

సన్నధాన్యానికి రూ.500 బోనస్ హామీ ఏమైంది?

70 శాతం ధాన్యం ప్రైవేట్ వ్యాపారులకే విక్రయం

ఎమ్మెల్యే విజయ రమణారావుపై బిజేపీ నేత సురేష్ రెడ్డి తీవ్ర విమర్శలు



ప్రెస్ క్లబ్ పెద్దపల్లి, నవంబర్ 18: (లోకల్ గైడ్) : రైతుల ధాన్యాన్ని దళారులు, మిల్లర్లు దోచుకుంటున్నా స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఎందుకు మౌనంగా ఉంటున్నారని బీజేపీ నేత గొట్టిముక్కల సురేష్ రెడ్డి ప్రశ్నించారు. రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలోనే కాకుండా, ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేపట్టడంలోనూ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వంపై, ఎమ్మెల్యేపైనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాలో సుమారు 70 శాతం సన్నధాన్యాన్ని రైతులు ఇప్పటికే ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లకు విక్రయించుకున్నారని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలపై నమ్మకం లేకపోవడం, ధాన్యం అమ్మిన తర్వాత డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండటంతో రైతులు తక్కువ ధర వచ్చినా ప్రైవేట్ వ్యాపారులకే ధాన్యం అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని గతంలో ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీని విస్మరించిందని మండిపడ్డారు. గత యాసంగి సీజన్‌కు సంబంధించిన బోనస్ సైతం రైతులకు అందలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జిల్లాలో సుమారు 200 రైస్ మిల్లులు ఉన్నప్పటికీ, కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు కేవలం 10 నుంచి 15 మిల్లులకే అలాట్మెంట్ చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. జిల్లావ్యాప్తంగా 300కు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ, కేవలం 12 కేంద్రాల్లోనే కొనుగోళ్లు ప్రారంభం కావడం దారుణమన్నారు. ధాన్యం కొనుగోళ్లకు లారీలు పంపకపోవడం, మిల్లులను కేటాయించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరోవైపు మిల్లర్లు, దళారులు సంచికి రెండు నుంచి మూడు కిలోల వరకు అదనంగా ధాన్యం తీసుకుంటూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. కోతలు ప్రారంభమైన సమయంలో క్వింటాలుకు రూ.3,500కు పైగా ధర చెల్లిస్తామని ముందుకొచ్చిన వ్యాపారులు, ప్రస్తుతం కోతలు పూర్తవుతున్న తరుణంలో ధరను రూ.2,600కు తగ్గించడం రైతులను నిలువునా ముంచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే విజయ రమణారావు వారి సమస్యలపై స్పందించకపోవడం ఏమిటని సురేష్ రెడ్డి ప్రశ్నించారు. దళారులు, మిల్లర్ల దోపిడీని అరికట్టాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై లేదా అని నిలదీశారు. మిల్లర్లకు, దళారులకు వత్తాసు పలకకుండా మౌనం వీడి రైతుల పక్షాన నిలబడాలని హితవు పలికారు. వచ్చే వేసవిలో సాగునీరు అందించలేమని, విద్యుత్ సరఫరా చేయలేమని ప్రభుత్వం ఇప్పటికే చేతులెత్తేసిన పరిస్థితి ఉందని విమర్శించారు. కనీసం ప్రస్తుత పంటనైనా రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కొనుగోలు చేసి వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందించాలని డిమాండ్ చేశారు. రైతులపై కేసులు నమోదు చేయడం కాదు.. రైతులకు అన్యాయం చేస్తున్న పాలకులపైనే చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఇప్పటికైనా స్పందించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, కొల్లూరి సంతోష్ కుమార్, రెండ్ల వేణు, బొడ్డుపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 తెలంగాణ లోగో, మస్కట్ పోస్టర్ ఆవిష్కరణ



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 కు సంబంధించిన లోగో, మస్కట్ పోస్టర్‌ను రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, ఐ.ఏ.ఎస్ ఆవి ష్కరించారు. జిల్లా యువజన, క్రీడల అధికారిణి ఎన్. స్వర్ణలత, డిప్యూటీ కలెక్టర్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 సరూర్ నగర్ స్టేడియం వేదిక ఇన్‌చార్జి కె. అనూష, సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. యువ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తి, ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని సరోర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జిమ్నాస్టిక్స్, ఖో-ఖో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎన్. స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026పై ప్రజల్లో, ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో అవగాహన కల్పించడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.

మియాపూర్, మాదాపూర్ సర్కిళ్లలో 957 మందికి చేయూత పింఛన్లు మంజూరు

శేరిలింగంపల్లి-2 జోన్ లో లబ్ధిదారులకు పింఛన్ ఉత్తర్వులు అందజేత



సైబరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని శేరిలింగంపల్లి-2 జోన్ లోని మియాపూర్ సర్కిల్-48, మాదాపూర్ సర్కిల్-50 పరిధిలో మొత్తం 957 మంది లబ్ధిదారులకు చేయూత సామాజిక భద్రతా పింఛన్లు మంజూరయ్యాయి. ఈ మేరకు 2026 నవంబర్ 10 తేదీన మంజూరు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ మాలెంపాటి, మియాపూర్ డిప్యూటీ కమిషనర్ జి.శ్రీనివాస్, మాదాపూర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, హఫీజ్ పేట్, చందానగర్ మాజీ కార్పొరేటర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్ అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు. "కొత్తగా మంజూరైన పింఛన్ల వివరాలు:" వితంతు పింఛన్లు: 656, దివ్యాంగుల పింఛన్లు: 159, ఒంటరి మహిళల పింఛన్లు: 120, అవివాహిత ఒంటరి మహిళల పింఛన్లు: 22, మొత్తం: 957. సర్కిళ్ల వారీగా: మియాపూర్ సర్కిల్-48: 852 మంది, మాదాపూర్ సర్కిల్-50: 105 మంది, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పింఛన్లు పారదర్శకంగా, సకాలంలో అందేలా చూస్తామని అధికారులు తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

యువత పెడదారి ప్రేమలు మోసాలు-మైనర్ డ్రైవింగ్--

మాదక ద్రవ్యాల నిర్మూలన--సైబర్ నేరాలపై అవగాహన సదస్సు పోలీస్ శాఖ



(లోకల్ గైడ్ 18నవంబర్ టౌన్) : కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం లో మైనర్ల పై జరుగు నేరాలు తీసుకోవలిసిన జాగ్రత్తలు వివిధ సామజిక అంశములపై కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారంలి గౌరవ బిక్కనూర్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.అనిల్ సార్ సూచన మేరకు పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 మాదక ద్రవ్యాల టోల్ ఫ్రీ నం 1908 షి టీమ్ నం 8712686094 అత్యవసర సమయంలో అన్ని ఎమ్మార్జెనేసిల కొరకు డైల్ 112 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏచిన్న పొరపాటు చేసిన జీవితాలు నాశనం అవుతాయని తల్లి తండ్రులు మరియు అధ్యాపకులు చెప్పినట్టు వినాలని ఎవరిని నమ్మి మోసపోవద్దని మూఢ నమ్మకాలు నమ్మ వద్దు టెక్నాలజీ సైన్స్ ను నమ్మాలని ఎటువంటి చిన్న నేరాలకు పాల్పడవద్దని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్స్ ఖ.శేషారావు గ్రాజ.ప్రభాకర్ మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో కామారెడ్డిజిల్లా షి టీమ్ పని తీరు మహిళాలకు రక్షణ పట్ల పని చేయు విధానం ఫోక్సో కేసులు గురించి మైనర్ నేరాలపై బ్రౌజ.ప్రవీణ మేడం వివరించినారు మానవ అక్రమ రవాణా గురించి గ్రాజ.రాజేందర్ వివరించారు లిబిక్కనూర్ ఝూ× శ్రీ. =.ఎ.వెంకట్రావ్ గారు మరియు పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ.బాలాచారీ గారు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు ధన్యవాదములు సార్

బండ్ల వెంకటాచారి కుటుంబానికి బానోత్ సుందర్ లాల్ అండ

తెలంగాణ ఉద్యమకారుడి దశదిన కర్మకు హాజరై నివాళులు.. కుటుంబ సభ్యులకు పరామర్శ



కారేపల్లి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించిన కారేపల్లి మండలం మందారం గ్రామానికి చెందిన ఉద్యమకారుడు బండ్ల వెంకటాచారి మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుడు బానోత్ సుందర్ లాల్ సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెంకటాచారి దశదిన కర్మ కార్యక్రమానికి బుధవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటాచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారుడి సేవలను స్మరించుకుంటూ, ఆయన మృతి కుటుంబానికిం తీరని లోటని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ బాల, స్థానిక నాయకులు కోటేష్, వీరన్న, సురేష్, మధు, దేవీలాల్, రవీందర్, సేవియ, భద్ర తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం,

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో మద్ది చంద్రాకాంత్ రెడ్డి...



(లోకల్ గైడ్ 18నవంబర్ కామారెడ్డి టౌన్) : భాగంగా ఐదవ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకొని, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించడంతో పాటు కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కవి సమ్మేళనంలో పలువురు కవులు పాల్గొని తమ కవితల ద్వారా సాహిత్యాభిరుచిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గఫూర్ గారు, రమేష్ రుద్రంగి గంగాప్రసాద్ గారు, కందుకూరి శ్రీనివాస్ గారు, కాసర్ల రామచందర్ గారు, తిరుపతిరావు గారు, సంగా గౌడ్ గారు, శ్యాంకుమార్ గారు, నాగభూషణం గారు,ఉమాశేషగిరిరావు,రవీందర్ గారు, కాశ నర్సయ్య గారు మరియు సాయి కిరణ్ గారు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు



మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి, నవంబర్ 18: బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి మెదక్ ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం మూడేళ్ల సాధారణ జైలు శిక్ష విధించింది. మిట్టపల్లి వందేమాతరం అలియాస్ ప్రవీణ్‌రెడ్డి (41)ని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు వెలువరించింది. రూ.6 వేల జరిమానాతో పాటు బాధితురాలికి రూ.50 వేల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. 2019 సెప్టెంబరు 9న 17 ఏళ్ల బాలికను నిందితుడు తన దుకాణంలో లైంగికంగా వేధించినట్లు జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం నం.733/2019 కింద ఐపీసీ 354, 354ఏ సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని 7, 8 సెక్షన్ల కింద కేసు నమోదైంది.పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి ఆధారాలు సేకరించారు. సాక్షులను విచారించి, న్యాయస్థానంలో పటిష్ఠమైన ఆధారాలను ప్రవేశపెట్టడంతో నిందితుడికి శిక్ష పడింది. దర్యాప్తు అధికారి, ఎస్సై డి.మోహన్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ప్రభాకర్‌రెడ్డి కేసు విచారణలో కీలకంగా వ్యవహరించారు.బాలలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మల్కాజిగిరి పోలీసులు స్పష్టం చేశారు.

కార్పొరేషన్ లోని పలు డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2,18,19 మరియు 22వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన సీసీ డ్రైనేజీ, బీటీ రోడ్లను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ తో కలిసి పరిశీలించారు .డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి, పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు .ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా డ్రైనేజీ, రోడ్ల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు .18 డివిజన్లో నేషనల్ హైవే డ్రైన్స్, విద్యుత్ స్తంభాలను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, కార్పొరేటర్లు ఇబ్రహీం , సమద్, నల్లగొండ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, గోగుల గణేష్,ఆలకుంట్ల నాగరాజు, పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండబోయిన యాదయ్య, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెంటెక్కి

పిల్లల సంరక్షణ, బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత.





రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): చిన్న పిల్లల రక్షణ, బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడీఎస్ సూపర్ వైజర్ శారదా తెలిపారు. బుధవారం ఐసి డీ ఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో వీసీపీసీ (గ్రామీణ చిన్న పిల్లల సంరక్షణ కమిటీ) కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...చిన్న పిల్లల సంరక్షణ, వారి హక్కులను కాపాడటం, బాల్య వివాహాల నివారణ ఇతర అంశాలపై వివరించారు. బాలల హక్కులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎక్కడ ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహమ్మద్ నబి, అస్లమ్ , ఇక్బాల్, ఐసీడీఎస్ ఐ సి పి ఎస్ సిబ్బంది అశ్విత ఎన్ జీ ఓ మమత, అంగన్వాడీ టీచర్ ఆర్. ఇందిరా తల్లులు జాన్సీరణి, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

మాసయ్య గౌడ్ ప్రజల గుండెల్లో చీరస్మర్నీయులు..

మాజీ ఎంపీటీసీ మాసయ్య గౌడ్ సేవలు మరువలేనివి

పార్టీ ఓ మంచి నేతను కోల్పోయింది... ,

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ 18 కొండుర్గ్..: వెంకేర్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు మాసయ్య గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డిపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాసయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పార్టీ బలోపేతానికి మాసయ్య గౌడ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. మాసయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్ని విధాలా భరోసా కల్పిస్తామని పురుషోత్తం రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప కార్యదర్శి గోవర్ధన్ గౌడ్,సీనియర్ నేత రాములు గౌడ్,జీబీ కృష్ణ,బోరేగా నరేందర్,మాజీ సర్పంచ్ లింగం గౌడ్,రమేష్ సుధాకర్,వెంకటేష్గౌడ్,ఉషయ్య,రమేష్ నాయక్ ,అడ్వకేట్ నర్సింలు వెంకటేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాసయ్య గౌడ్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థుల పాల్గొని నివాళులు అర్పించారు...

420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

బీఆర్ఎస్ యువజన నాయకులు నారం రాజశేఖర్



లోకల్ గైడ్ :అశ్వారావుపేట : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అశ్వారావుపేట మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ యువ నాయకులు నారం రాజశేఖర్ విమర్శించారు. ?తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలు, అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు సూచనల మేరకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, వందలాది హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ?ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన మూడు ప్రధాన అంశాలు ఇవేనని ఆయన పేర్కొన్నారు. ?మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు నెలకు 2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి, నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం మహిళలను మోసం చేయడమేనని ఆయన అన్నారు. ?రైతు భరోసా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏటా 15,000 అందిస్తామన్న హామీని అర్హులందరికీ వర్తింపజేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ?ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నిరుద్యోగ యువతకు నెలకు 4,000 భృతి, రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఇలా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత పాలనలో వాటి అమలుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజల ముందుంచుతామని నారం రాజశేఖర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వంగా కాకుండా చేతల ప్రభుత్వంగా నిరూపించుకోవాలని హితవు పలికారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు.ఈ నెల 19వ తేదీ గురువారం నాడు సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా" పథకాన్ని ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబంలోని సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ అనగా దారిద్రరేఖకు దిగువన ఉన్నవారు ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని కలెక్టర్ తెలిపారు. ఈ పథకాన్ని అందరు సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు సంబంధిత గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలు, అర్హత ప్రమాణాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు పథకంపై ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, పథకం వివరాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఈ బృహత్తర పథకం ద్వారా అందించే రూ.5 లక్షల జీవిత బీమా రక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు.

అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

ఈ నెల 20, 21 తేదీల్లో భారీ వర్ష సూచన

అధికారులందరూ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలి



ఖమ్మం, నవంబర్ -18: లోకల్ గైడ్ బ్యూరో : ఆక్వాన్ తుఫాను పూర్తిగా ఖమ్మం జిల్లాలో కేంద్రీకృతమైందని సమాచారం ఉన్నప్పటికీ, ప్రస్తుత సమాచారం ప్రకారం (బుధవారం మ. 2.00 గంటల) అట్టి తుఫాన్ ఒరిస్సా, ఛత్తీస్ గడ్ వైపు దారిమళ్లిందని తెలిసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ఆక్వాన్ తుఫాన్ ఒరిస్సా , ఛత్తీస్ గడ్ లవైపు దారి మళ్లినందున జిల్లాపై తుఫాన్ ప్రభావం కొంత తక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఈ నెల 20, 21 తేదీల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు, సిబ్బంది ఎవరూ కూడా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మంజూరైన ఏవైనా సెలవులు ఉంటే వాటిని వెంటనే రద్దు చేసుకోవాలని అన్నారు. వరద నియంత్రణ ప్రొటోకాల్స్ అందరూ విధిగా పాటించాలని స్పష్టం చేశారు. రోడ్లపై ఎక్కడైనా నీరు పొర్లుతున్నా, లోతైన వంతెనలు లేదా కల్వర్టులు నీట మునిగినా వెంటనే ఆయా మార్గాలను బ్లాక్ చేసి ట్రాఫిక్ నిలిపివేయాలని కలెక్టర్ అన్నారు. స్థానిక తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.గాలి వానలకు చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ తీగలపై పడిపోతే వాటిని వెంటనే తొలగించడానికి ఉడ్ కట్టర్స్, ట్రీ కట్టర్స్ వంటి పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ లైన్ల పునరుద్ధరణకు పూర్తి సన్నద్ధతతో సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు ఎవరు కూడా చెరువులు, కుంటలు, వాగుల వైపు చేపల వేటకుగాని, ఈత కొట్టడానికి గానీ వెళ్లకూడదని మత్స్యశాఖ ద్వారా గట్టిగా హెచ్చరించాలని, సోషల్ మీడియాలో ఇన్స్టాగ్రామ్ , రీల్స్ మొదలైన వాటిలో రీల్స్ చేయడం కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లరాదని, దీనిపై అధికారులు నిఘా పెట్టాలని ఆదేశించారు. పరిస్థితిని బట్టి అవసరమైన చోట సహాయక చర్యల కోసం ఈ నెల 21, 22 తేదీల్లో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అన్నారు. పరిస్థితి తీవ్రతను బట్టి, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు, విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే పూర్తి అధికారం జిల్లా విద్యా శాఖ అధికారి, సంక్షేమ విద్యా సంస్థల అధికారులకు ఇస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా వుంటూ, అధికార యంత్రాంగానికి సహకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి..

కొండుర్గ్ ఎంపీడీఓ కి వినతి పత్రం సమర్పించిన ,పారిశుధ్య సంఘం నేతలు..

కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించక పోవటం చాలా అన్యాయం..

గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య..



లోకల్ గైడ్ న్యూస్ 18 కొండుర్గ్.. : రంగారెడ్డి జిల్లా కొండుర్గ్ మండలంలోని పారిశుధ్య కార్మికులు తమ హక్కుల కోసం , గళమెత్తారు, బుధవారం నాడు వారు సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను గ్రామ పంచాయతీ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని ధర్నా నిర్వహించి కొండుర్గ్ మండల ఎంపీడీఓశ్రీరామ్ కు వినతి పత్రం సమర్పించారుఉద్యోగులుగా,గుర్తించడానికి అడ్డంకులేమున్నాయో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలన్నారుగ్రామ ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంటాక్ట్ బేసిక్ మీద జీతాలు వస్తలేవు మధ్యవర్తులు లేరు డైరెక్ట్ ప్రభుత్వమే పంచాయతీ బ్యాంకు ఖాతాలో పంచాయతీ కార్మికుల జీతాలను వేస్తుంది ఆ జీతాలను పంచాయతీ కార్యదర్శి విత్ డ్రాచేసి పంచాయతీ కార్మికులకు ఇవ్వడం జరుగుతుంది. అలాంటప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించరో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అడిగారు ఎవరి అకౌంట్లో వారికి వేతనాలు వెయ్యాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పీఎఫ్ ఈఎస్ఐ తో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలనారు ప్రస్తుతం ఒక్కో కార్మికునికి 9500 చెల్లిస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వేతన జీవో ప్రకారం 14000 ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికులపై దాడులు జరిగితే రక్తషావాలైనా అధికారులు పట్టించుకుంటలేరని ఆయన ఆరోపించారు చిన్న ఉమ్మెత్తల గ్రామంలో బ్యాగరి యాదయ్య పంచాయితీట్రాక్టర్ డ్రైవర్ గ్రామంలో దాయాదులు అనవసరమైన గొడవ సృష్టించి రక్త గాయాలైనట్లు అతనిపై దాడి చేస్తే దానిపై పిటిషన్ ఇస్తే పోలీసులు పిట్టి కేసు కట్టి వదిలేశారు ఇది ఎక్కడి న్యాయం అని ఆయన ప్రశ్నించారు ఒక పంచాయతీ కార్మికుడు రక్త గాయాలయితే అతనిపై అధికారులు సానిభూతి తెలిపే పరిస్థితి కూడా లేదు అంటే పంచాయతీ కార్మికులను వెట్టి కార్మికులుగా చూస్తున్నారని ఆయన మండిపడ్డారు యాదయ్య పై జరిగిన దాడి ఇంకో ప్రభుత్వ ఉద్యోగిపై జరిగి ఉంటే పరిస్థితి ఇలా ఉండేదా అని అధికారులు సమాధానం చెప్పాలన్నారు వెంటనే యాదయ్య దాడి కేసును రీఓపెన్ చేసి ప్రాథమిక దర్యాప్తు చేసి అటెండ్ మర్డర్ కేసు నమోదు చేయాలని ఆయన పోలీసు వారినిడిమాండ్ చేశారుఈ కార్యక్రమంలోజిపివర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బి యాదయ్య మండల కార్య నిర్వాహక అధ్యక్షులు సి జంగయ్య మండల ఉపాధ్యక్షులు చదరవల్లి యాదయ్య మాల యాదయ్య మండల నాయకులు యాదన్న లక్ష్మమ్మ రాములమ్మ పాల్గొన్నారు..

పెన్షన్ల విషయంలో రాజకీయం జోక్యం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

తెలంగాణ రాష్ట్రం అంటే మధిర, కొడంగల్ కాదే కాదు కదా.

మునుగోడు ప్రజలు ఆత్మగౌరవం ఉన్న ఎమ్మెల్యేను గెలిపించుకున్నారు అక్క తినే వాన్ని కాదు.


మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన చేయూత పె న్షన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి . ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం లోని నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, గట్టుప్పల్, మర్రిగూడ, నాంపల్లి, చండూరు మండలాలతో పాటు చండూరు మున్సిపాలిటీ లో చేయూత పింఛన్ కి ఎంపికైన 3630 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.మునుగోడు మండలంలోని 28 గ్రామాలకు చెందిన 845 మంది, చండూరు మండలంలోని 19 గ్రామాలకు చెందిన 530 మంది, చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డులకు చెందిన 293 మంది, మర్రిగూడ మండలంలోని 18 గ్రామాలకు చెందిన 785 మంది, నాంపల్లి మండలంలోని 32 గ్రామాలకు చెందిన 651 మంది లబ్ధిదారులు చేయూత పెన్షన్ మంజూరి పత్రాలను అందుకున్నారు.. పెన్షన్ అందుకున్న వారిలో ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఉన్నారు. నూతనంగా పింఛన్ అందుకుంటున్న వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులకు అభినందనలు తెలిపారు.ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న తరుణం ఇది అన్నారు.అప్లై చేసుకున్న వారిలో నూటికి 90 శాతం మందికి వచ్చాయి, పింఛన్ల మంజూరు విషయంలో మేము జోక్యం చేసుకోలేదు, రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనేది మా ప్రభుత్వ ఉద్దేశం , ప్రభుత్వ సొమ్ము పేదవాళ్లకు చెందాలి అనర్హులకు వెళ్లొద్దు అన్నారు.గతంలో అసెంబ్లీలో చెప్పాను రైతుబంధు అనేది నిజంగా వ్యవసాయం చేసే వాళ్ళకి ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వ సొమ్ము పేద ప్రజలకు పేద రైతులకు చెందాలి, ఉన్న వాళ్లకు వద్దనేది నా ఉద్దేశం అన్నారు.ప్రభుత్వానికి సూచన చేస్తున్న... గతంలో బిఆర్ఎస్ చేసిన తప్పులు మనం చేయొద్దు అనేది నా అభిప్రాయం ,ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడడం నా నైజం.. ఇలా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని ప్రచారం చేస్తున్నారు , ప్రజల కోసం ప్రజల మంచి కోసం మాత్రమే మాట్లాడతాఅన్నారు.అభివృద్ధి, సంక్షేమం అనేవి ప్రభుత్వానికి రెండు కండ్లు అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి పేరు మీద అప్పుచేసి కాంట్రాక్టర్లు కట్టబెట్టి అవినీతి చేసిపోయింది ఇప్పుడు అప్పు కట్టలేక ఈ ప్రభుత్వం ఇబ్బంది పడుతోంది.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల కోసం పుట్టిన పార్టీ ,దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ ఆశయాలు రాజీవ్ గాంధీ ఆశయాలు నెరవేర్చడమే మా ప్రభుత్వం ఉద్దేశ్యం అన్నారు.గత ప్రభుత్వం చేసిన అవినీతిని బయటికి తీసి ప్రజాధనాన్ని రికవరీ చేసి వారిని జైల్లో పెట్టాలిఅన్నారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని మనము అవలంబిస్తే అభివృద్ధి సంక్షేమం చేయలేము అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 4000 రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పాము,మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది , ఒకసారి మాట ఇస్తే మాట తప్పము మడమ తిప్పం అనేది వైయస్సార్ ఆనాడు అన్నారు .ఎందుకు చేయలేకపోతున్నామో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది మునుగోడు లో జరిగే రోడ్ అభివృద్ధి పనులు ఆరు నెలలు చేసి నిధులు రాక కాంట్రాక్టర్లు వెళ్ళిపోతున్నారు.ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడే విధంగా ప్రభుత్వం పనిచేయాలని మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నఅన్నారు .పదవులల్లో ఉండేవాళ్లు బాధ్యతగా ప్రవర్తించాలి అన్నారు.ప్రజా జీవితంలో ఉన్న వాళ్ళు నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందిఅన్నారు.పింఛన్ 2000 కాదు 5000 ఇచ్చిన తప్పులేదు అన్నారు.ప్రతి మండల కేంద్రంలో ఓల్డేజ్ హోం పెట్టాలి అన్నారు.గత ప్రభుత్వంలో ఉండి అవినీతి చేసిన కాంట్రాక్టర్లు ఇప్పుడు ఈ ప్రభుత్వంలో ఉన్నారు.అదే దోపిడీ కొనసాగుతోంది.ఆంధ్ర కాంట్రాక్టర్లు ఆంధ్ర పెట్టుబడిదారుల దే నడుస్తోంది అన్నారు.పేదల కోసం ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉంటారు అన్నారు.నేను రాజకీయాలకి వచ్చింది ఉన్నది పేదల కోసం అన్నారు.భగవంతుడు దయవల్ల నా కుటుంబం బాగానే ఉంది అన్నారు.నేను పదవుల కోసం పాకులాడట్లేదు అన్నారు.మూడేళ్ల ప...


మహిళా సంఘాల భవ నాలు వెంటనే పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 18 : గ్రామ మహి ళా సంఘ భవనాలు త్వరి తగతిన నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికా రులను ఆదేశించారు. నారాయణపేట జిల్లాలో 206 వివో భవనాలకు రూ.3.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని విడతల వారీగా మిగతా అన్నింటికీ నిధులు మంజూ రయ్యాయని వాటిలో ఇంత వరకు కోస్గి మండలం బిజ్జా రం రూ.4.37, కృష్ణా మండ లం మురహరి దొడ్డి రూ.8.83, ఊట్కూరు మండలం పెద్దజత్రం రూ.8.6, చిన్న పొరల రూ.9.36 లక్షల భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని వాటికి నిధులు మంజూరై బిల్లులు చెల్లిస్తారని తెలిపారు. అలాగే మదనపల్లి 4.73 లో పూర్తి కాలేదని తెలిపారు. వి బిజీ రామ్ ప్రోగ్రాం ద్వారా చేసిన పనులకు పేమెంట్స్ పూర్తయ్యాయని తెలిపారు. అన్ని గ్రామాల సర్పంచులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచి వివో భవనాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని 206 వివో భవన నిర్మాణ పనులకు సంబంధించిన ఎమౌంట్ అందరికి వస్తాయని మార్చి 2027 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు .

కరువు మండలాల గెజిట్ విడుదల



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 18: ఎల్ నినో ప్రభావం వల్ల నారాయణ పేట జిల్లాలో 13 కరువు మండలాలను ప్రభుత్వం గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపా రు. జిల్లాలోని దామరగిద్ద, ధన్వాడ, గుండుమాల్, కోస్గి, కొత్తపల్లె, కృష్ణ , మద్దూర్, మాగనూరు, మక్తల్, మరికల్, నారా యణపేట, నర్వ, ఉట్కూర్ మండలాలను కరువు మండలాలుగా గుర్తించి ప్రభుత్వం గెజిట్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

బాధితులకు సి ఏం రిలీఫ్ చెక్కుల పంపిణీ



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 18: నర్వమండలంలోని పలువురు అనారోగ్య బాధితులకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ సి ఎన్ రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నర్వ మండలంలోని లంకాల గ్రామ నివాసులు ఎరుకలి కురుమూర్తి 22500,పర్ధిపూరం చెన్న మ్మ 40000,బుగ్గరపోల శ్రీను 35000,దూల్ల అరుణ్ కుమార్ 19000,మేడుపల్లి జయమ్మ 35000,పర్ధిపురం చిన్న బుచ్చన్న 57000 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమశీలో గ్రామ అధ్యక్షులు నరేష్ యాదవ్, భీసం ఎలప్ప,వార్డు సభ్యులు దొరకుంట కృష్ణయ్య, కిష్టన్న, జీనుగురాళ్ల కురుమూర్తి, టైలర్ శ్రీను, మాల శారద మల్లేష్, బీసం రామకృష్ణ,బీసం బాలరాజు, మహమ్మద్ రఫీ, వడ్ల సాయన్న, పాండు సాగర్, జీకే మూర్తి, దుల్లా వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మండలంలో
ఇందిరమ్మ ఇంటి పేరుతో రూ.50 వేల డిమాండ్!

సర్పంచ్ భర్తపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు మోకాళ్ల రమేష్.. రూ.5 వేలు ఫోన్‌పే చేసినా దక్కని ఇల్లు.. విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకోలు.



సింగరేణి, నవంబర్ 18 (లోకల్ గైడ్ న్యూస్) : ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామంటూ రూ.50 వేలు డిమాండ్ చేశారని సింగరేణి మండల పరిధిలోని చిన్నమడంపల్లి గ్రామపంచాయతీకి చెందిన సర్పంచ్ భర్తపై బాధితుడు మోకాళ్ల రమేష్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రేకుల షెడ్డులో నివసిస్తున్న తమ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా రూ.50 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. ఇందులో భాగంగా రూ.5 వేలు ఫోన్‌పే ద్వారా పంపించినప్పటికీ ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ఫోన్‌పే లావాదేవీల వివరాలు, వాయిస్ రికార్డింగ్ ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయాన్ని తుడుం దెబ్బ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రమేష్ వెల్లడించారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కోశాధికారి కల్తీ రాంప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూణెం శివరాం, సంక్షేమ పరిషత్తు వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





రంగారెడ్డి జిల్లా బ్యూరో లోకల్ గైడ్): రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్మయి, సిపిఓ సౌమ్య, పిడి డీఆర్డీఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిఎం పాఠశాలలకు ఉత్తమ విద్యా విధానాలపై అధ్యయనం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల సమగ్ర అభివృద్ధి,నాణ్యమైన విద్యాబోధన,ఆధునిక బోధనా పద్ధతులు,ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై అధ్యయనం చేసి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కార్యాలయంలో జిల్లాకు చెందిన 25మంది పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సంబంధిత కో ఆర్డినేటర్లతో కూడిన బృందం ఈనెల 21వరకు 4రోజుల విద్యా అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరు,మైసూరు ప్రాంతాలలోని ప్రముఖ విద్యాసంస్థల సందర్శనకు సంబంధించిన పర్యటన బస్సును జిల్లా అదనపు కలెక్టర్,ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి పి చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్,రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్,మైసూరులోని రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ తదితర ప్రముఖ విద్యాసంస్థలను ఈ బృందం సందర్శిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో అమలవుతున్న ఆధునిక విద్యాబోధనా పద్ధతులు,పాఠశాల నాయకత్వ లక్షణాలు,విద్యా ప్రణాళికలు,వినూత్న బోధనా విధానాలు,విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తారని తెలిపారు.విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులు,ఆధునిక బోధనా పద్ధతులు,ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ అధ్యయన పర్యటనలో తెలుసుకున్న అంశాలు,పొందిన అనుభవాలు,ఉత్తమ విధానాలను తమ పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేసి,పిఎం శ్రీ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,పిఎం శ్రీ పాఠశాలల కో ఆర్డినేటర్లు,25మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం డిసెంబర్ 1 నుంచి చలో ఢిల్లీ.

కనీస వేతనం రూ.42 వేలు.. పెన్షన్ రూ.21 వేలు ఇవ్వాలి.
నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి.
స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి.
లక్షలాది మంది కార్మికులతో పార్లమెంట్ ముట్టడి.
సిఐటియు జాతీయ కార్యదర్శి ఏఆర్ సింధు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిఐటియు జాతీయ కార్యదర్శి ఏఆర్ సింధు తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ఈ ఆందోళనలో పాల్గొననున్నారని వెల్లడించారు. ఇందులో మహిళా కార్మికులు 50 శాతం వరకు ఉంటారని అంచనా వేసినట్లు చెప్పారు. బుధవారం నల్లగొండ జి యం కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు.కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ కోడ్స్ అమలుతో కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంఘాలు ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల నిజ వేతనాలు తగ్గిపోతున్నప్పటికీ కనీస వేతనాలను పెంచకుండా కొత్త చట్టాల ద్వారా మరింత భారాన్ని మోపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన త్రైపాక్షిక చర్చల వ్యవస్థను కూడా కేంద్రం నిర్వీర్యం చేసిందన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం తదితర రంగాల్లో పనిచేస్తున్న కోట్లాది మంది స్కీమ్ వర్కర్ల సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని ఏఆర్ సింధు అన్నారు.45వ భారత కార్మిక మహాసభ సిఫారసులు ఉన్నప్పటికీ 2018 తర్వాత వారి వేతనాలను పెంచలేదని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు గ్రాట్యుటీ అమలు చేయడం లేదని విమర్శించారు. స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా శాశ్వత ఉద్యోగాలను సైతం కాంట్రాక్ట్, నిర్ణీత కాల ఉద్యోగాలుగా మార్చుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం వంటి సేవలను ప్రైవేటీకరణ చేయడం వల్ల సామాన్య ప్రజలకు నష్టం జరుగుతోందన్నారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ ఆస్తులను అప్పగించే విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. అమెరికా, యూరప్ దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు దేశ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు తగ్గి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని తెలిపారు. కార్మిక సంఘాల హక్కులను కాపాడటంతో పాటు ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయని చెప్పారు. ప్రభుత్వం స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు.కార్మికులకు నెలకు రూ.42 వేల కనీస వేతనం ప్రకటించాలి.ఉద్యోగ విరమణ చేసిన వారికి, స్వయం ఉపాధి పొందుతున్న వారికి నెలకు రూ.21 వేల పెన్షన్ ఇవ్వాలి.నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలి.స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలి.ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలి.కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. ఎస్ఐఆర్ విధానాన్ని రద్దు చేసి, ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి.చుక్క రాములు మాట్లాడుతూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ కార్మికుల శ్రమను కార్పొరేట్లు, బహుళజాతి సంస్థలు దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం విధానాలు రూపొందిస్తోందని విమర్శించారు. కార్మికుల ఉద్యోగ భద్రతను దెబ్బతీసే నియామక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా అసంఘటిత, స్కీమ్, భవన నిర్మాణ రంగ కార్మికులను సమీకరించి చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా కదులుతోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఢిల్లీలో జరిగే చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అనంతరం చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది .ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.వెంకటేష్, తుమ్మల వీరారెడ్డి, ఈశ్వర్‌రావు, రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, శ్రీకాంత్, యాట సోమన్న,నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దబ్బికార్ మల్లేష్, చినపాక లక్ష్మీనారాయణ, లకపాక రాజు, దండంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట్ రవీందర్ యంగ్ వర్కర్స్ జిల్లా కో కన్వీనర్ భీమగాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.oo

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ మంత్రి గడ్డం వివేకానంద





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి విద్యా ప్రమాణాలు,హాజరు శాతం,ఏకాగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.బుధవారం కోటపల్లి మండలంలో గల మోడల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,కోటపల్లి మండల తహసీల్దార్ రాఘవేంద్ర,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యారంగంలో భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపారు.ఉదయం పూట అల్పాహారం తీసుకోకుండా పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని,పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా చదువుకోవడంతో పాటు క్రీడలు,ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుండగా,మంచిర్యాల జిల్లాలో సుమారు 35వేల మంది విద్యార్థులకు,చెన్నూరు నియోజకవర్గంలో సుమారు12వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఎవరు ఆకలితో పాఠశాలకు రాకూడదనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.తాను 2009నుండి 2014వరకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో 109మోడల్ పాఠశాలలు మంజూరయ్యాయని గుర్తుచేశారు.కోటపల్లి మోడల్ స్కూల్‌లో 301మంది బాలురు,237మంది బాలికలు విద్యనభ్యసిస్తుండడం సంతోషంగా ఉందని,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు.విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ,పట్టుదల,కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని,ప్రతి ఒక్కరు ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు.ప్రస్తుతం పాఠశాలలో మంచి ఫలితాలు సాధిస్తున్నప్పటికీ,సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలుతో ఇకపై100శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ గ్రేడ్‌లు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు.విద్యార్థులు100శాతం డిస్టింక్షన్ ఫలితాలు సాధిస్తే పాఠశాలకు ప్రత్యేక బహుమతి అందజేస్తానని తెలిపారు.మోడల్ స్కూల్‌లో సుమారు 500మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భోజనశాల నిర్మాణానికి 40లక్షల రూపాయలు అవసరమని,ఇందులో 20లక్షల రూపాయలు జిల్లా కలెక్టర్ ద్వారా,మరో 20 లక్షలు డిఎంఎఫ్‌టి నిధుల నుండి కేటాయించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు సంప్రదాయ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,వివిధ నైపుణ్యాలను అభ్యసించాలని సూచించారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4వేల కోట్ల రూపాయల వ్యయంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.వీటి ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచనున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలు,మోడల్ స్కూళ్లు,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పాఠశాలల నుండి వచ్చే అవసరాల ప్రతిపాదనలను పరిశీలించి నిధులు మంజూరు చేయడం,అవసరమైన మరమ్మతులు,త్రాగునీరు,ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలలలో ఎలాంటి అదనపు వసతులు అవసరమైనా పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని,ఒకేసారి అన్ని అవసరాలను తెలియజేయడం ద్వారా పనులు పునరావృతం కాకుండా సమగ్రంగా అభివృద్ధి పనులు చేపట్టవచ్చని సూచించారు.ప్రభుత్వం విద్యార్థుల కోసం బ్రేక్‌ఫాస్ట్,మధ్యాహ్న భోజనం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం,డైట్,కాస్మెటిక్ ఛార్జీల పెంపు వంటి పలు కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం మంత్రి,జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించి,ఆహార నాణ్యత,మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ గదిని ప్రారంభించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతు కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18నుండి 59సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని,కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు.కుల,మత,ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు.నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు,పట్టణాలు,వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు,రేషన్ కార్డులలో పేర్లు లేని వారు,రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు.బీమా పొందే వ్యక్తి వివరాలు,ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ,కుటుంబ సభ్యులు,నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని,ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు,అవసరమైన సేవలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మంచిర్యాల జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు.పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని,మండల స్థాయి అధికారులు,వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు.జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్,ప్రింటర్,స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.2గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేసామని,మిగిలిన 2గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులు,గ్రామపంచాయతీ సిబ్బంది,మున్సిపల్ అధికారులు,సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి,ఎవరు మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతులు యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాలి

ఏ డి ఏ సుధామాధురి

కామారెడ్డి జిల్లా,(లోకల్ గైడ్) : రామారెడ్డి గ్రామంలో ఎల్లారెడ్డి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుధామధురి పర్యటించి రైతులు సాగు చేస్తున్న వివిధ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా యాసంగి సీజన్‌లో ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. అనంతరం బాణూరి చిన్న గంగారెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

నూతన వధూవరులను ఆశీర్వదించిన చలమల్ల కృష్ణారెడ్డి



చౌటుప్పల్ నవంబర్ 18 (లోకల్ గైడ్): చౌటుప్పల పట్టణ కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో జరిగిన నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెక్క నర్సింహా ముదిరాజ్ -జంగమ్మ ఆహ్వానం మేరకు వారి కుమార్తె అశ్విని శివ కుమార్ ల వివాహ వేడుకలో చలమల్ల నర్సింహారెడ్డి తో కలిసి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి కానుకగా రూ.50000 రూపాయలు అందజేశారు.

ఆత్మూరుసర్పంచ్ ఖమ్మంపాటి స్వాతి జగన్ చేతుల మీదుగా కొత్త పెంక్షన్ మంజురు పత్రలను పంపిణీ చేయడం



ఆత్మూరు, నవంబర్ ,18: లోకల్ గైడ్: సర్పంచ్ ఖమ్మంపాటి స్వాతి జగన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెంక్షన్ మంజురు చేయించడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీనుగు శంకర్ రావు సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి (మాజీ) లిపంచాయతీ కార్యదర్శి భాస్కర్ రావు ప్రజ ప్రతినిధులు పెంక్షన్ దారులు పాల్గొన్నారు .

హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ కింద గాయాలతో గుర్తుతెలియని వృద్ధురాలు మృతి

చికిత్స పొందుతూ మూడు రోజుల తర్వాత కన్నుమూత.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మియాపూర్ పోలీసులు



సైబరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ కింద గాయాలతో పడి ఉన్న గుర్తుతెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. నవంబర్ 14న ఉదయం 9.00 గంటల సమయంలో సుమారు 60-65 ఏళ్ల వయస్సు గల వృద్ధురాలు ఫ్లైఓవర్ కింద గాయాలతో పడి ఉన్నట్లు మియాపూర్ పోలీసులకు డయల్ 112 ద్వారా సమాచారం అందింది. వెంటనే పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, 108 అంబులెన్స్ సహాయంతో ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు నవంబర్ 17న రాత్రి 7:06 గంటలకు మృతి చెందింది. ఈ విషయాన్ని ఆసుపత్రి అధికారులు నవంబర్ 18న పోలీసులకు తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ డి. శ్రీనివాసరావు (హెచ్‌సీ-2706) ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు క్రైమ్ నంబర్ 1640/2026 కింద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 ప్రకారం కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తును హెడ్ కానిస్టేబుల్ పి.మల్లేష్ (హెచ్‌సీ-3044)కు అప్పగించారు.

జిన్నింగ్ మిల్లుల నుండి రబీ ధాన్యాన్ని తక్షణమే తరలించాలి,

సివిల్ సప్లై కమిషనర్ నాగిరెడ్డి కి ఏఎంసీ చైర్‌పర్సన్ తిరుమల సమ్మయ్య, వినతి



లోకల్ గైడ్, కాటారం, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని జిన్నింగ్ మిల్లులలో నిల్వ ఉంచిన రబీ సీజన్ వరి ధాన్యపు బస్తాలను వెంటనే ఖాళీ చేయించాలని కోరుతూ కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిరుమల సమ్మయ్య మరియు రైతులు తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ నాగిరెడ్డి ని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. కాటారం మండలంలోని మీనాక్షి కాటన్ మిల్లు, రుద్ర కాటన్ మిల్లులలో గత రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యపు బస్తాలను నిల్వ ఉంచారని తెలిపారు. ప్రస్తుతం పత్తి పంట చేతికి వచ్చిన తరుణంలో, మిల్లులలో ధాన్యం బస్తాలు ఉండటం వల్ల రైతులు పత్తిని విక్రయించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాటారం, మల్హర్, మహాముత్తారం, మహాదేవపూర్ తదితర 5 మండలాల రైతులు పత్తి అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. చుట్టుపక్కల 100 కిలోమీటర్ల పరిధిలో వేరే జిన్నింగ్ మిల్లులు లేకపోవడంతో రైతులతో పాటు మిల్లు యజమానులు కూడా నష్టపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే జిన్నింగ్ మిల్లుల నుండి వరి ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించేలా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై కమిషనర్ నాగిరెడ్డి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు,

కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం





కల్లూరు : లోకల్ గైడ్ : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి స్ ర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్ ఓ వాటర్ ప్లాంట్‌తో పాటు వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించడంతో పాటు, పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్లు అర్జున్ రావు, కల్లూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, వార్డు కౌన్సిలర్లు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి మరియు పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదలకు ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం.

ప్రొఫెసర్ (కూతురు)తేజశ్రీ కీ న్యాయం కోరుతూ తల్లి నిరాహార దీక్ష.





రాజేంద్ర నగర్, నవంబర్ 17 (లోకల్ గైడ్) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు (కూతురు) తేజశ్రీ కీ న్యాయం చేయాలని కోరుతూ ఆమె తల్లి ముషరాంబాగ్‌లోని నిరాహార దీక్ష చేపట్టారు. లైంగిక వేధింపుల ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని పదవి నుంచి తప్పించకపోగా విశ్వవిద్యాలయంలో బెదిరింపులు, ఒత్తిళ్లు కొనసాగుతున్నాయని తేజశ్రీ తల్లిదండ్రులు లక్ష్మి, లక్ష్మణ్ రావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు క్యాంపస్ నుంచి ముషరాంబాగ్‌లోని తేజశ్రీ నివాసానికి చేరుకున్నారు. ఆమె తల్లికి సంఘీభావం ప్రకటించి, ఆమెతో కలిసి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ తేజశ్రీ తల్లి మాట్లాడుతూ తనబిడ్డ పడుతున్న వేదనను గత మూడు నెలలుగా దగ్గర నుంచి చూస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తేజశ్రీ తనకు ఎదురైన పరిస్థితిని కుటుంబానికి వివరించినప్పటి నుంచి అందరం ఈ విషయంపై చర్చించామని, విశ్వవిద్యాలయంలో మరెవరికీ ఇలాంటి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కుటుంబంగా ముందుకు వచ్చామని తెలిపారు. ప్రతి విద్యార్థి భయం లేకుండా చదువుకోవాలని, అధ్యాపకులు, బోధనేతర ఉద్యోగులు గౌరవంగా పనిచేయాలన్నారు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయగలగాలని ఆమె ఆకాంక్షించారు. వేధింపులపై ఫిర్యాదు చేసినవారికి రక్షణ తో పాటు వారికి అండగా నిలిచినవారు బెదిరింపులకు గురికాకూడదని ఆమె కోరారు. తన బిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపబోనని స్పష్టం చేశారు. తమ ఇంటికి వచ్చి అండగా నిలిచిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వైస్ ఛాన్సలర్‌పై చర్యలకు 24 గంటల గడువు....

దీక్షా శిబిరంలో మాట్లాడిన అధ్యాపకులు, విద్యార్థుల ప్రతినిధులు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య పై సంబంధిత అధికారులు 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకోవాలని కోరారు. 24 గంటల్లో అధికారులు చర్యలు తీసుకోకపోతే, వైస్ ఛాన్సలర్ స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకోకపోతే, విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున శాంతియుత నిరసన ప్రదర్శనలు, నిరాహార దీక్షలు చేపడతామని దీక్షా శిబిరం నుంచే పిలుపునిచ్చారు. బాధితురాలు తేజశ్రీ ఫిర్యాదుపై పోలీసులు తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి వైస్ ఛాన్సలర్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారికి, సాక్షులకు రక్షణ కల్పించి నిష్పక్షపాత విచారణ జరపాలని దీక్షకు సంఘీభావం తెలిపిన వారు డిమాండ్ చేశారు.

మసీద్ బండలోని మాధవ కొండల ఉద్యానవనంలో ఉద్యానవనం నుంచి పని విధానం

ప్రకృతి ఒడిలో పని చేసేందుకు ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్న అధికారులు



సైబరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ జి.సృజన ఆదేశాల మేరకు, మసీద్ బండలోని మాధవ కొండల ఉద్యానవనాన్ని "ఉద్యానవనం నుంచి పని" విధానంతో తీర్చిదిద్దేందుకు జరుగుతున్న పనులను శేరిలింగంపల్లి మండల కమిషనర్ నారాయణ్ అమిత్ పరిశీలించారు. సమాచార సాంకేతిక నిపుణులు, స్వతంత్ర పని చేసేవారు, విద్యార్థులు, కొత్తగా ఏర్పడిన సంస్థల బృందాలు ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా పనిచేసుకునేందుకు వీలుగా ఆధునికమైన, అందరికీ అందుబాటులో ఉండే, పర్యావరణానికి అనుకూలమైన పని ప్రదేశాలను అవసరమైన సదుపాయాలతో ఏర్పాటు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా మండల కమిషనర్ ప్రతిపాదిత మౌలిక సదుపాయాలను, కొనసాగుతున్న పనులను సమీక్షించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : జిల్లాలో చేపడుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.బుధవారం భీమారం మండలం మద్దికల్ గ్రామాన్ని తహసిల్దార్,డిప్యూటీ తహసిల్దార్,ఉపసర్పంచ్ లతో కలిసి సందర్శించి రీసర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్తులో భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు.రైతులు రీసర్వే ప్రక్రియకు సహకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలిపారు.పనుల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో తహసిల్దార్‌తో కలిసి హాజరయ్యారు.గ్రామసభలో రీసర్వే ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించి,రైతుల భాగస్వామ్యంతో పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే ప్రక్రియ,కోర్టు కేసులు,జిఓ.76,59,ఎస్ఐఆర్ ప్రక్రియ,భూ భారతి ఫైళ్లు,మీ సేవ ద్వారా జారీ చేయవలసిన సర్టిఫికెట్ల పెండింగ్ లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని,పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి చెక్కు పంపిణీ



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడి కుటుంబానికి బెల్లంపల్లి యూనియన్ బ్యాంక్ బుధవారం కోటి రూపాయల చెక్కును అందజేసింది.బెల్లంపల్లి స్టేషన్ రోడ్ కాలనీలో నివాసమంటు కాసిపేట గనిలో జనరల్ మజ్దూర్ గా పనిచేసే పులి మూర్తి గత సంవత్సరం లక్సేట్టిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతుడు బెల్లంపల్లి యూనియన్ బ్యాంకులో సాలరీ అకౌంట్ కలిగి ఉండడం వల్ల బ్యాంకు ఇన్సూరెన్స్ డబ్బులను చెల్లించారు.చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు,డీజీఎం నటరాజన్,బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్ చందన్ కుమార్ లు పులి మూర్తి నామినీలుగా ఉన్న భార్య పులి జోత్స్న,తల్లి అనసూర్యలకు ఈ చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా సిజిఎం మాట్లాడుతు ప్రతి ఒక వినియోగదారుడు తమ కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా రోడ్డుపై ప్రతి అవసరం నిమిత్తం ప్రయాణించే ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు,సిబ్బంది,వినియోగదారులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి జరిమానా....

ఒకరోంజు కమ్యూనిటీ సర్వీస్...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాలలో మద్యం మత్తులో వాహనం నడుపుతు ట్రాఫిక్ ఎనలైజర్ పరీక్షలో 347రీడింగ్ నమోదైన కుమ్మరి సురేష్‌ను ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపరిచారు.విచారించిన మంచిర్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమేష్ బుధవారం నిందితుడికి 3వేల జరిమానా,ఒకరోజు మంచిర్యాల పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే ప్లకార్డులు ప్రదర్శిస్తు కమ్యూనిటీ సర్వీస్ చేయాలని ఆదేశించారు.8డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను విచారించిన న్యాయమూర్తి నిందితులకు 17వేలుజరిమానా విధించారు.

సింగరేణి పాఠశాలను సందర్శించిన సింగరేణి కార్యదర్శి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల,జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని కార్పోరేట్ ఎడ్యుకేషనల్ జనరల్ మేనేజర్ రాజేంంద్రప్రసాద్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ,అధికారులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం పాఠశాలలోని10వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే పలు విలువైన సూచనలు చేశారు.ప్రతి విద్యార్థిలో భాషా నైపుణ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ముఖ్యంగా వినికిడి మాట్లాడడం చదవడం రాయడం లాంటి నైపుణ్యాలను ఆంగ్లం,హిందీ,తెలుగు భాషల్లో తప్పనిసరిగా అభివృద్ధి చేయాలని సూచించారు.విద్యార్థులు గణితంలో కూడా చురుకుదనాన్ని,సామర్థ్యాన్ని పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని,అంతేకాకుండా ప్రతి విద్యార్థి ఏదైనా విషయాన్ని పట్టుదలతో నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని మార్గనిర్దేశం చేశారు.పాఠశాల అభివృద్ధిలో భాగంగా విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం స్కూల్ బస్సులు ఇప్పటికే వచ్చాయని,అతి త్వరలోనే విద్యార్థులకు బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.పాఠశాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ బోర్డులు,ఆధునిక కంప్యూటర్లు త్వరలోనే సమకూరుస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక్ మాట్లాడుతు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు జీఎం కార్యాలయం ద్వారా కరస్పాండెంట్‌గా తన వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమంలో తన పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జిఎల్ ప్రసాద్,ఏజీఎం ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్,డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్,కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి రాంబాబు,డీజీఎం ఐడి కిరణ్ కుమార్,పర్చేస్ అధికారి బాబు,సీనియర్ పిఓలు,సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తాం

ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి



లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 18 : సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తామని రామ్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సేవా కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు. ప్రముఖ వైద్యులు, లయన్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో లయన్స్ క్లబ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వర్ రెడ్డితో పాటు ట్రస్మా అధ్యక్షుడిగా ఎన్నికైన చుక్కా అల్లాజీ గౌడ్‌ను లయన్స్ క్లబ్ బృందం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వి. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య, ఉద్యోగ వృత్తుల్లో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి, వారి అభిమానాన్ని పొందిన వ్యక్తులు సమాజంలో ఎల్లప్పుడూ గుర్తింపు పొందుతారని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా డాక్టర్ మహేశ్వర్ రెడ్డి తన విలువైన సమయాన్ని ఆమనగల్లు లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు కేటాయించాలని కోరారు. పేదలకు వైద్య సేవలు అందించడం, ఆరోగ్య అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి సేవలను కొనియాడుతూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు జి. చెన్నకిషన్ రెడ్డి, జూలూరు రమేష్ బాబు, క్లబ్ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంప శ్రీను, జిల్లా చైర్మన్లు బి. రామచంద్ర రెడ్డి, ఎం. చంద్రశేఖర్, ఎం. అంజయ్య, జూలూరి రమేష్, నటరాజ్ యాదయ్య, విష్ణువాస్ రెడ్డి, కె. రాంరెడ్డి, బి. వెంకటేష్, జూలూరి లింగయ్య, డాక్టర్ ఈ. కృష్ణ, డాక్టర్ శ్రీనివాసులు, డి. మోహన్ రెడ్డి, పసుల లక్ష్మారెడ్డి, పి. వెంకట్ రెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, కె. గోవర్ధన్ రెడ్డి, వెంకటస్వామి, పసుల నర్సింహారెడ్డి, పాండు రెడ్డి, రాజేందర్, వెంకటేష్, బిచ్చ నాయక్, పాపిశెట్టి రాము, సంపత్, ఏలే శివకుమార్, కె. వెంకటయ్య, అంజిరెడ్డి, గుజ్జరి నరసింహ తదితరులు పాల్గొన్నారు. క్లబ్ పీఆర్ఓ పాషా కార్యక్రమ వివరాలను వెల్లడించారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా గంట్ల రాజిరెడ్డి

శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి: తెలంగాణ యూనియన్ ఆఫ్ : వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు గంట్ల రాజిరెడ్డి ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన గంట్ల రాజిరెడ్డిని బుధవారం శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చందనగర్ లోని పి జె ఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యాక్రమానికి రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి లతో పాటు జర్నలిస్టులు హాజరై గంట్ల రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా గంట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు తదితర సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

వాజేడు లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణి..

వాజేడు, లొకల్ గైడ్ ప్రతినిధి : వాజేడు మండలంలో వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు మొత్తం 460 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వాజేడు మండలంలోని 17 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఈ లబ్ధిదారులకు భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వయంగా మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ఒక్కొక్క లబ్ధిదారునికి స్వయంగా పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమమే తన ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ల పేదలకు ఎంతో భరోసానిస్తాయని, లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కృపాకర్, వాజేడు మండల సమస్త సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్పంచ్ సంధ్యారాణి నవీన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత..





వాజేడు, లొకల్ గైడ్ ప్రతినిధి : వాజేడు మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో చంద్రుపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి నవీన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చంద్రుపట్ల గ్రామానికి చెందిన వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు12 మందికి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్యారాణి నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ తమ గ్రామ లబ్ధిదారులను స్వయంగా వెంట తీసుకువచ్చి, వారికి పత్రాలు అందేలా చూసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో తాము కృషి చేస్తున్నామని, చంద్రుపట్ల గ్రామంలో ఏ ఒక్క అర్హుడు కూడా పింఛనుకు దూరం కాకూడదని వారు తెలిపారు. పింఛన్లు పొందిన లబ్ధిదారులు సర్పంచ్ కు , సెక్రటరీ కి కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం

లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలు అందజేత

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ





కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ ఎంపీడీవో ఆఫీస్ లో బుధవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 278 మంది లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ సర్పంచ్ నర్సయ్య, పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి, సర్పంచులు కవిత, నరేష్, సిద్దారములు, నర్సయ్య, సంజీవ్, లక్ష్మి, అక్షర, శ్రీనివాస్ రావు, భానుశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజోలులో పింఛన్ల పండుగ.. 62 మందికి అందజేత





లోకల్ గైడ్, రాజోలు, నవంబర్ 18 : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందడిగా జరిగింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో మొత్తం 62 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.సర్పంచ్ బానోత్ మంగమ్మ దేవేందర్, ఉప సర్పంచ్ కొక్కు శీను, పాలకమండలి సభ్యులు లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వితంతు పింఛన్లు, ఒంటరి మహిళల పింఛన్లు, కల్లుగీత కార్మికుల పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, చేయూత పింఛన్లు ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పేద, బలహీన వర్గాలకు అండగా ఉండడమే తమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్, పాలకమండలికి కృతజ్ఞతలు తెలిపారు.

మియాపూర్ 48వ సర్కిల్ లో ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం

పెండింగ్ సేవల పరిష్కారానికి అధికారులకు లక్ష్యాలు నిర్దేశం



సైబరాబాద్, నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ నగరపాలక సంస్థ, మియాపూర్ 48వ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష సమావేశం జరిగింది. సర్కిల్ ఉప కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సహాయ పురపాలక కమిషనర్లు, పన్ను పరిశీలకులు, బిల్లు సేకరణదారులు హాజరయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. సమీకృత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో సమయ కేటాయింపు తొలగింపు, ఆస్తి పన్ను గుర్తింపు సంఖ్య కేటాయింపు, పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను సేవలు, ఫిర్యాదుల పరిష్కారం, 2026 నవంబర్ నెలకు నిర్దేశించిన ఆస్తి పన్ను వసూలు లక్ష్యాల సాధనపై సమావేశంలో చర్చ జరిగింది. సహాయ పురపాలక కమిషనర్లు, పన్ను పరిశీలకులు, బిల్లు సేకరణదారులకు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించినట్లు పేర్కొన్నారు.

అతి చిన్న వయసులోనే హైకోర్టు న్యాయవాదిగా శ్రీ చక్రపాణి

అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తూ, క్లిష్టమైన కేసులను సైతం అలవోకగా ఛేదిస్తున్న యువ న్యాయవాదికి అభినందనలు.!

చిన్న వయసులోనే న్యాయ పోరాటంలో సంచలనం..

పెద్ద కేసులను ఛేదిస్తున్న యువ హైకోర్టు న్యాయవాది.!



ఖమ్మం, నవంబర్ 18 : లోకల్ గైడ్ బ్యూరో : పట్టుదల, అంకితభావం, న్యాయశాస్త్రంపై అపారమైన పట్టు ఉంటే వయసుతో సంబంధం లేకుండా అత్యున్నత విజయాలను సాధించవచ్చని నిరూపిస్తున్నారు యువ హైకోర్టు న్యాయవాది పుల్లబోట్ల వివిఎస్ శ్రీ చక్రపాణి అతి చిన్న వయసులోనే న్యాయవాద వృత్తిని ఎంచుకున్న ఆయన, నేడు ఉన్నత న్యాయస్థానంలో హై కోర్టు ఎన్నో క్లిష్టమైన, కీలకమైన కేసులను సమర్థవంతంగా వాదిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.. న్యాయవాద వృత్తిలో అద్భుత ప్రతిభ సాధారణంగా న్యాయవాద వృత్తిలో అనుభవం గడించడానికి చాలా ఏళ్లు పడుతుంది.. కానీ పుల్లబోట్ల వివిఎస్ శ్రీ చక్రపాణి తన పదునైన వాదనలతో, చట్టాలపై ఉన్న లోతైన అవగాహనతో అతి తక్కువ కాలంలోనే సీనియర్ న్యాయవాదుల సరసన నిలిచారు.. సివిల్, క్రిమినల్, రాజ్యాంగబద్ధమైన కీలక కేసులలో బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు..

కక్షిదారులకు భరోసా.. యువతకు ఆదర్శం

న్యాయస్థానంలో ఆయన వినిపించే బలమైన వాదనలు ఎందరో కక్షిదారులకు (క్లయింట్స్) కొండంత భరోసానిస్తున్నాయి.. సామాన్యులకు సత్వర న్యాయం అందాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషి పట్ల తోటి న్యాయవాదులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. చిన్న వయసులోనే ఇంతటి గొప్ప స్థాయికి చేరుకున్న పుల్లబోట్ల వివిఎస్ శ్రీ చక్రపాణి నేటి యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.. భవిష్యత్తులో ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు..

ఆయన ఇటీవల విజయం సాధించిన కేసు..

-25 వేల వివాదంలో కీలకమైన న్యాయపరమైన ఉపశమనం..

అడ్వకేట్ వివిఎస్ శ్రీచక్రపాణి న్యాయవాద ప్రతిభను ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు, తెలంగాణ హైకోర్టులో దాఖలైన దబల్యూ.పి. నెం.35403 అఫ్ 2026 ప్రత్యేకంగా ప్రస్తావించదగిన కేసుగా నిలుస్తుంది.. సైబర్ నేరానికి సంబంధించిన దర్యాప్తులో భాగంగా ఒక విద్యార్థికి చెందిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఖాతా నిలిపివేయబడింది.. ఆ ఖాతాలోకి అనుమానాస్పద లావాదేవీ ద్వారా రూ.25,000 జమ అయినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.. అయితే, వివాదాస్పద మొత్తం రూ.25,000 మాత్రమే అయినప్పటికీ, మొత్తం బ్యాంకు ఖాతాను స్తంభింపజేయడంతో విద్యార్థి తన ఇతర చట్టబద్ధమైన ఆర్థిక లావాదేవీలను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది.. ఈ నేపథ్యంలో పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్ పుల్లబోట్ల వివిఎస్ శ్రీచక్రపాణి, వివాదాస్పద మొత్తాన్ని మాత్రమే నిలుపుదల చేసి, మిగిలిన ఖాతా కార్యకలాపాలను కొనసాగించేందుకు అనుమతించాలనే కీలకమైన న్యాయపరమైన అంశాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. ఈ వాదనలకు మద్దతుగా మద్రాస్, కేరళ, తెలంగాణ హైకోర్టులలో వెలువడిన ఐదు న్యాయపూర్వ తీర్పులను ఆధారాలుగా సమర్పించారు.. బ్యాంకు ఖాతాను పూర్తిగా స్తంభింపజేయడం కంటే, దర్యాప్తు ప్రయోజనాలను కాపాడుతూ వివాదాస్పద మొత్తానికే పరిమితి విధించడం సముచితమనే వాదనను సమర్థంగా వినిపించారు.. ఈ కేసులో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశం పిటిషనర్‌కు గణనీయమైన ఉపశమనాన్ని కల్పించింది.. రూ.25,000 మొత్తంపై లియన్ కొనసాగిస్తూ, మిగిలిన లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాను తిరిగి వినియోగించుకునేందుకు అనుమతించాలని సంబంధిత బ్యాంకును హైకోర్టు ఆదేశించింది.. ఈ తీర్పు దర్యాప్తు ప్రయోజనాల పరిరక్షణతో పాటు వ్యక్తుల చట్టబద్ధమైన ఆర్థిక హక్కులను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది.. ఈ కేసులో శ్రీచక్రపాణి వినిపించిన వాదనల ప్రాధాన్యత ఇదే..

సుప్రీంకోర్టు స్థాయి న్యాయపరమైన అనుభవం..

శ్రీచక్రపాణి న్యాయవాద ప్రయాణంలో సుప్రీంకోర్టు అనుభవం కూడా ఒక ముఖ్యమైన అంశం.. భారత ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన జస్టిస్ ఎన్.వి.రమణ కార్యాలయంలో ఇంటర్న్‌గా పనిచేసిన సమయంలో అడ్మిషన్ విషయాలపై సంక్షిప్త నోట్లు సిద్ధం చేయడం, బెయిల్ అంశాలు, ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు, మధ్యవర్తిత్వ చట్టానికి సంబంధించిన నిబంధనలపై పరిశోధన చేయడం వంటి బాధ్యతలను నిర్వహించారు.. అలాగే, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ వద్ద కూడా ఇంటర్న్‌షిప్ ద్వారా న్యాయస్థాన కార్యకలాపాలపై విలువైన అనుభవాన్ని పొందారు.. అనంతరం అడ్వకేట్ ఎం.కె.జలీల్ వద్ద న్యాయవాద వృత్తికి సంబంధించిన అనుభవాన్ని పెంపొందించుకుని, గురుగ్రామ్‌లోని ఏస్ ఏ లా ఆఫీసుస్ సంస్థలో డిస్ప్యూట్ రేసొల్యూషన్ విభాగంలో అసోసియేట్‌గా పనిచేశారు.. ఈ అనుభవాలు వివాద పరిష్కారం, కేసుల పరిశీలన, న్యాయపరమైన వ్యూహరచన వంటి అంశాల్లో ఆయనకు ప్రాయోగిక అవగాహనను అందించాయి..

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదుకు ఆమనగల్లులో ప్రత్యేక శిబిరాలు

13 గ్రామ పంచాయతీల పరిధిలో 4,666 కుటుంబాల గుర్తింపు -- నవంబర్ 20 నుంచి ఆన్‌లైన్ నమోదు ప్రారంభం





ఆమనగల్లు, నవంబర్ 18 (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమనగల్లు ఎంపీడీఓ. జయరాం విజయ్ తెలిపారు. ఈ పథకం అమలులో భాగంగా మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 19న రాష్ట్రస్థాయిలో పథకం ప్రారంభం కానుండగా, నవంబర్ 20 నుంచి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ

ఈ పథకం కింద కుటుంబ ప్రధాన సంపాదనాపరుడు మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించనున్నట్లు ఎంపీడీఓ వివరించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రధాన సంపాదనాపరులకు ఈ పథకం వర్తిస్తుందని, బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హులైన రేషన్ కార్డు ఉన్న, లేని కుటుంబాలు కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.

13 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాలు

ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి, చెన్నంపల్లి, చింతపల్లి, కోనాపూర్, కొత్తకుంట తండా, మంగళపల్లి, మెద్దిగడ్డ తండా, పోలేపల్లి, రామానుతుల, సీతారాంనగర్ తండా, శంకర్ కొండ తండా, శెట్టిపల్లి, సింగంపల్లి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 4,666 కుటుంబాలను ఈ పథకం పరిధిలోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్ణయించామని, ఇందుకోసం 5,285 ఆహార భద్రత కార్డుల వివరాలను గుర్తించినట్లు వెల్లడించారు.

అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో సూపర్‌వైజర్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, డేటా ఆపరేటర్లు, క్యాంప్ ఇన్‌ఛార్జులకు ఆన్‌లైన్ నమోదు విధానంపై ప్రత్యేక శిక్షణ నిర్వహించినట్లు ఎంపీడీఓ తెలిపారు.మండలస్థాయిలో ఎంపీడీఓ జి. జయరాం విజయ్, తహసీల్దార్ ఎం.డి. ఫహీమ్ ఖాద్రి, డిప్యూటీ తహసీల్దార్ వినోద్ పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

సర్పంచులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి

గ్రామాల్లో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడం, విస్తృత ప్రచారం నిర్వహించడం, ప్రతి అర్హ కుటుంబం ప్రత్యేక నమోదు శిబిరానికి వచ్చేలా చూడటంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు చొరవ చూపాలని ఎంపీడీఓ కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి కుటుంబం నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజలు తీసుకురావాల్సిన పత్రాలు

ప్రత్యేక నమోదు శిబిరాలకు వచ్చే అర్హులైన వారు ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) తీసుకురావాలని ఎంపీడీఓ సూచించారు. అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని జి. జయరాం విజయ్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను లేదా ఎంపీడీఓ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉప్పల లక్ష్మణ్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ నవంబర్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి) : తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంఘటితంగా కృషి చేయాలని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు ఉప్పల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లా జర్నలిస్టు సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా ఇళ్ల స్థలాలు లేదా ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం రవీంద్రభారతిలోని మొదటి అంతస్తు కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్‌కు ప్రభుత్వ గుర్తింపు కల్పించిందని తెలిపారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. టీజేఏ సభ్యులతో పాటు ఇతర జర్నలిస్టులకు సంక్షేమ పరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా, ఆపద సమయంలోనైనా సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.టీజేఏ జనరల్ సెక్రటరీ గోరి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నాయకులు, సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.సమావేశంలో జర్నలిస్టుల సంక్షేమం, విద్య, వైద్యం, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే వచ్చే జనవరిలో నిర్వహించనున్న రాష్ట్ర, జిల్లా స్థాయి సార్వత్రిక ఎన్నికలు (జనరల్ బాడీ ఎన్నికలు) నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌యూజేఐ ఉపాధ్యక్షులు రాజేంద్రనాథ్, ఖలీల్, ఖాసీం, రాజలింగం, సత్నం సింగ్‌తో పాటు వివిధ జిల్లాల అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘాన్ని మరింత క్రియాశీలంగా ముందుకు తీసుకెళ్లాలని సమావేశం ఆకాంక్షించింది.

గర్భకోశ వ్యాధుల చికిత్స, దూడలకు నట్టల నివారణ కార్యక్రమం.

ఊట్కూరులో పశు ఆరోగ్య శిబిరం .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలోని పశు ఆరోగ్య ఉప కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం, గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం మరియు దూడలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.వి. రమేష్ మాట్లాడుతూ పశువులు సకాలంలో ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణ లేదా సహజ సంపర్కం ద్వారా సకాలంలో చూలు కట్టించినట్లయితే వాటి జీవితకాలంలో ఎక్కువ సంఖ్యలో దూడలను పొందడంతో పాటు అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చని తెలిపారు.పశువులకు నాణ్యమైన పచ్చిమేత, సమతుల్య దాణా, ఖనిజ లవణాల మిశ్రమాన్ని తగిన మోతాదులో అందించడం ద్వారా పునరుత్పత్తి ప్రక్రియ సక్రమంగా జరిగి పశువుల ఉత్పాదకత పెరుగుతుందని వివరించారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎదీ+ =ూవీ + పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు తమ పొలాల్లో పశుగ్రాస పంటలను సాగు చేసుకోవడం ద్వారా వేసవిలోనూ పశువులకు పచ్చిమేత అందించడంతో పాటు పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని తెలిపారు. పశుగ్రాస సాగుకు సంబంధించిన వివరాల కోసం సమీప పశువైద్యశాలను లేదా గ్రామ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని సూచించారు. గ్రామాల్లో పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఎదీ+ =ూవీ + పథకం కింద ప్రతి గ్రామంలో మూడు నుంచి నాలుగు నీటి తొట్లను నిర్మించుకునే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచులు వీలైనన్ని ఎక్కువ నీటి తొట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు.రైతుల అవసరాల మేరకు పశువుల కొట్టాలు, గొర్రెల కొట్టాలు తదితర నిర్మాణాలకు కూడా ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని, రైతులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని పశుసంపద అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.90 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స అందించడం జరిగింది. 62 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ రామచంద్ర రెడ్డి, డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ మహిపాల్ రెడ్డి, డాక్టర్ సందీప్, పారా వెటర్నరీ సిబ్బంది రాహుల్, రామకోటి, గ్రామ సర్పంచ్ మరియు 112 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499